ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 13.02.2025 | సంపుటి : 11 సంచిక : 213 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV
జనంసాక్షి tv JANAMSAKSHI





పోలింగ్ డేటా భద్రతలో

## తప్పిదాలకు తావులేదు

ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించిన సీఈసీ రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** లోక్‌సభతో పాటు ఆయా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ డేటా తారుమారు అయ్యిందంటూ కొంతకాలంగా ప్రతిపక్షాలు ఆరోఏ స్తున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్

మిగతా 2లో..



## ఆందోళనకారులపై ఉక్కుపాదం

1400 మంది హత్యకు గురైనట్లు గుర్తింపు

బంగ్లాలో షేక్ హసీనా జమానాపై ఐరాస నివేదిక

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బంగ్లాదేశ్ అల్లర్లను అణిచివేసేందుకు ఆనాటి ప్రధాని షేక్ హసీనా క్రూరంగా

మిగతా 2లో..

# మరోసారి కులగణన



### సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం

- 16నుంచి 28 వరకు మళ్లీ నిర్వహిస్తాం
- ఎన్యూమరేటర్లకు వివరాలు అందజేయాలి
- రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా చూసుకోవడం అందరి బాధ్యత
- 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినెట్ తీర్మానం
- చట్టబద్ధత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
- తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగింది
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ధి పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు.

మిగతా 2లో..

# 'ఉచితా'లతో ప్రజలు సోమరులవుతారు

### వారిలో కష్టపడేతత్వం నశించిపోతుంది: సుప్రీం కోర్టు

అన్ని ఊరికే ఇస్తే ప్రజలు పనిచేసేందుకు ఇష్టపడరు

రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై ధర్మాసనం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..? ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని

మిగతా 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం



- మరోసారి కులగణన సర్వే చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో వాయిదా పడే అవకాశం
- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వడంతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు

మిగతా 2లో..

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

### అందుకు ఇదే సరైనసమయం • ఇండియా ఫ్రాన్స్ సీఈవో ఫోరంలో మోదీ



**పారిస్(జనంసాక్షి):** 2047 నాటికి దేశం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నేపథ్యంలో.. భారత్‌లో వ్యాపారాల పెరుగుదలకు ఆస్కారం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 14వ ఇండియా ఫ్రాన్స్ సీఈవో ఫోరంలో మోదీ ప్రసంగించారు. ఈ సమావేశం ఇరుదేశాలకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తల సంగమం అన్నారు. 'మీరంతా ఆవిష్కరణ, సహకార, సమీకృత మంత్రంతో పనిచేయడం నేను చూస్తున్నా. మీరు భారత్‌– ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సైతం బలోపేతం చేస్తున్నారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తో ఈ సమ్మిట్‌కు అధ్యక్షత వహించడం సంతోషకరంగా ఉంది. గత రెండేళ్లలో ఇది మా ఆరో సమావేశం. గతేడాది మా రిపబ్లిక్ డేకి మెక్రాన్ ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. నేడు మేమిద్దరం కలిసి ఏఐ యాక్షన్ సమ్మిట్‌కు అధ్యక్షత వహించాం. గత దశాబ్దంలో భారత్‌లో జరిగిన మార్పులు మీకు తెలుసు. స్థిరమైన, ఊహాజనిత విధానానికి సంబంధించిన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేశాం. త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. రక్షణరంగంలో "మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్"ని ప్రోత్సహి స్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు. ఇక, మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉన్నారు. పారిస్‌లో మంగ ళవారం జరిగిన ఏఐ యాక్షన్ సమ్మిట్ కు అధ్య క్షుడు మెక్రాన్‌తో కలిసి మోదీ అధ్యక్షత వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలను కొట్టిపారేశారు. టెక్నాలజీ వల్ల పని అదృశ్యం కాదని, అది తన రూపాన్ని మార్చుకుంటుందని, కొత్తతరహా ఉద్యోగాలు పుట్టుకొస్తాయని చరిత్ర చెబుతోందన్నారు. రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను, భద్రతను, సమాజాన్ని ఏఐ మారుస్తోందని, ఈ శతాబ్దపు మానవతావాదా నికి కోడ్ రాస్తోందన్నారు. ఇదిలాఉండగా.. తదుపరి ఏఐ యాక్షన్ సదస్సును భారత్‌లో నిర్వహించేందుకు సిద్ధమని మోదీ పేర్కొన్నారు. ఏఐ ఫౌండేషన్, కౌన్సిల్ ఫర్ సస్టెయినబుల్ ఏఐ ఏర్పాటుకు మద్దతు పలుకు తున్నామన్నారు.మరోవైపు.. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోదీ అమెరికాకు చేరుకోనున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భేటీ కానున్న ప్రధాని మోదీ.. ఈసందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది.

## మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన మోదీ

ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు.

మిగతా 2లో..

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

## ఇచ్చి తీరాలి

ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి: కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. కులగణన సర్వే తప్పుల తడకని ప్రభుత్వం ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అసంపూర్తి లెక్కలతో అసెంబ్లీలో తీర్మానం తప్పేనని అంగీకరించాలని, మనోవేదనకు గురిచేసినందుకు బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండోసారి అయినా సర్వే సమగ్రంగా చేయాలని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర పరిధిలోకి నెడితే అంగీకరించే ప్రసక్తే లేదని కేటీఆర్ అన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో 'నోటా'పై కుదరని ఏకాభిప్రాయం

### దీనిని కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఈసీ

### తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు



**హైదరాబాద్(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్‌ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించొద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల

మిగతా 2లో..

## స్థానిక పోరులో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తాం

బలంగా ఉన్నచోటే ఒంటరిగా పోటీ చేస్తాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉన్న చోట పోటీ చేసామని.. మిగతా చోట్ల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలుపుకుపోతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ముందుకు వెళ్తామన్నారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

మిగతా 2లో..



## 'నీట్' నిర్వహణ తీరుపై జోక్యం చేసుకోలేం

పిటిషన్ విచారణకు ఢిల్లీ హైకోర్టు నిరాకరణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జేఈఈ మెయిన్ తరహాలో నీట్ (యూజీ) పరీక్షను సైతం ఏటా రెండు సార్లు నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు దిల్లీ హైకోర్టు నిరాకరించింది. ఏడాదిలో రెండు సార్లు ఈ పరీక్షను నిర్వహించాలా? వద్దా? అనేది అధికార యంత్రాంగం తీసుకోవాల్సిన నిర్ణయమని.. ఇందులో కోర్టులు జోక్యం చేసుకోలేవని దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్ పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గి

మిగతా 2లో..





ఆ ప్రాంతాన్ని ప్రత్యేకంగా కొనాల్సిన అవసరంలేదు

ట్రంప్ పునరుద్ఘాటన

## గాజాను స్వాధీనం చేసుకుంటాం



**న్యూయార్క్(జనంసాక్షి):** గాజాను స్వాధీనం చేసుకొని, తిరిగి నిర్మిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా జోర్డాన్ రాజు అబ్దుల్లా 2 తో భేటీ అయిన ట్రంప్..ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. దాన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం లేదంటూ వ్యాఖ్యానిం చారు. 'మేము గాజా ను కొనుగోలు చేయా ల్సిన అవసరం లేదు. దాన్ని స్వాధీనం చేసుకుంటాం. గాజాను రక్షించి పునరుద్ధరిస్తాం. అక్కడ రియల్ ఎస్టేట్ వ్యా పారం చేసే ఆలోచన నాకు లేదు. మధ్యప్రాచ్యంలోని ప్రజల కు అనేక ఉద్యోగాలు సృష్టిం చనున్నాం' అని ట్రంప్ ఓవెల్ కార్యాలయంలో విలేకరులతో తెలిపారు.యుద్ధం కారణంగా అనారోగ్యంతో, క్యాన్సర్‌తో బా ధపడుతున్న 2 వేల మంది చిన్నారులను తమ దేశానికి తీసుకువెళతామని అబ్దుల్లా 2 ప్రకటించారు. దీనిని ట్రంప్ అద్భుతమైన విషయంగా పేర్కొన్నారు. అయితే, నిరాశ్రయులైన పాలస్తీనియన్లకు ఆశ్రయం కల్పించాలనే

మిగతా 2లో..

### ట్రంప్ వ్యాఖ్యలకు మేం వ్యతిరేకం

గాజా పాలస్తీనీయులదే: చైనా

వార్త 2లో

## అసమానతల నిర్మూలనకే ఎస్సీ వర్గీకరణ



- ఇది ఎవరికో లాభం చేకూర్చే విషయం కాదు
- ప్రతి గడపకు ఎస్సీవర్గీకరణ లక్ష్యం తీసుకెళ్లాలి
- ఎస్సీ ఎమ్మెల్సీలకు మంత్రి రాజనర్సింహ సూచన

**హైదరాబాద్(జనంసాక్షి):** అణిచివేతకు గురైన కులాల్లోని అసమానతలను రూపుమాపేందుకే ఎస్సీ వర్గీకరణ అని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. వర్గీకరణ అనేది ఏ కులానికో, వర్గానికో వ్యతిరేకం కాదన్నారు. ఇదే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి గడపకూ వర్గీకరణ ఫలాలను తీసుకెళ్లే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు.

మిగతా 2లో..

## 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

ఎస్‌జీటీలుగా రెండు, మూడు రోజుల్లో నియామకం

నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్న సర్కారు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చినప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే..

మిగతా 2లో..

## త్వరలో కొత్తగా రూ.50 నోటు

సంజయ్ మల్హోత్రా సంతకంతో జారీ చేయనున్న ఆర్‌బీఐ

**ముంబయి(జనంసాక్షి):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ.50 నోట్లను జారీ చేయనుంది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో ఈ నోట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం చాలా వరకు నోట్లు మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ పేరుతో ప్రింట్ అయినవే సర్క్యులేషన్‌లో ఉన్నాయి. ఆయన స్థానంలో సంజయ్ మల్హోత్రా గతేడాది డిసెంబర్‌లో గవర్నర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గాంధీ సిరీస్‌లో కొత్త రూ.50 నోట్లను జారీ చేయాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ బుధవారం తెలిపింది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
13.02.2025



## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి12(జనంసాక్షి):**ఈ నెల 15 న మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నారు. ఏటా ప్రభుత్వం అధికారికంగా దీనిని నిర్వహిస్తోంది. ఉత్సవాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కలిశారు. ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 'నోటా'పై కుదరని ఏకాభిప్రాయం

ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీ లు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టు లో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కు ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పింది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటీడీపీ చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పిత అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. ఇప్పటికే మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానం ను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.

## స్థానిక పోరులో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తాం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీల అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై చర్చిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేయడాన్ని తాను స్వాగతిస్తున్నామని తెలిపిన కూనంనేని.. రాష్ట్ర ప్రభుత్వం మొండి పోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో అత్యంత దారుణంగా చంపేస్తున్నారని.. దీనిపై న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులను కలుపుకోవడంలో వైఫల్యం చెందిందని కూనంనేని చెప్పుకొచ్చారు. సమన్వయం చేసుకోవడంలో ఫెయిలైందని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టు పార్టీల కలయికతోనే విజయం సాధించిందన్న విషయాన్ని హస్తం పార్టీ మర్చిపోతుందంటూ సున్నితంగానే చురకలంటించారు. దేశవ్యాప్తంగా అనేక పరిణామాలు చూస్తున్నారు కానీ.. కలుపుకోవడం తెలియడం లేదన్నారు. కులగణన సర్వే రిపోర్టును రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంగా ప్రకటించిందని.. అందుకు సంతోషం వ్యక్తం చేశారు కూనంనేని. అయితే.. అందులో బీసీలు తగ్గారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని.. గ్రామ సభల్లో ఈ అంశంపై చర్చ పెట్టాలన్నారు. ఎస్సీ కులగణనలో చిన్న చిన్న లోపాలున్నాయని తెలిపిన కూనంనేని.. వాటిని రీ వెరిఫై చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె దిశగా ఆలోచనలు చేస్తున్నారని.. వాళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలం ఉన్నచోట పోటీ చేస్తామన్న కూనంనేని.. కుదిరిన చోట కాంగ్రెస్ పార్టీతో కలుపుకుపోతామని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని తెలిపుతున్నామని తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీలకు ఇంకా చర్చలు సాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేసినవి చెప్పుకోవడం చేత కావడం లేదని కూనంనేని చెప్పుకొచ్చారు. రూ.22 వేల కోట్ల రుణమాఫీ చేసినా కూడా చెప్పుకోవడం లేదన్నారు. అయితే.. 2 లక్షల మేర రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కొంత వైఫల్యం చెందిందని కూనంనేని అభిప్రాయపడ్డారు. కొన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుందని తెలిపారు. అన్నదాతల అకౌంట్లలో రైతు భరోసా కూడా వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మోడల్ విలేజీల్లో ఇల్లు కూడా కట్టిస్తున్నారని.. కానీ చేసినవి చెప్పుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది. ప్రభుత్వంలో ఎవ్వరు ఫోన్ కాల్స్ అటెండ్ చెయ్యడం లేదని.. ప్రభుత్వం దీన్ని గమనించాలంటటూ కూనంనేని సాంబశివ రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. మరోవైపు.. మావోయిస్టులను అంతం చేసేందుకు మార్చి నెలలో ముహూర్తం పెట్టారన్న విషయాన్ని గుర్తు చేసిన కూనంనేని.. ముహూర్తాలు ఎవరు పెడతారు.. ఎందుకు పెడుతారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా మావోయిస్టులను మట్టుపెట్టడానికి ముహూర్తాలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సంఘవిద్రోహులేమో అసెంబ్లీలో, పార్లమెంట్లో ఉంటారు.. ప్రజలకోసం పనిచేసే మావోయిస్టులను చంపేస్తారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా హత్యలు చేస్తున్నట్టేనని.. అతనిపై విచారణ చేయాలని కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు.

## నిషేధిత చైనా యాప్‌లు మళ్లీ మార్కెట్‌లోకి..!

### మారు పేర్లతో విడుదల

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశీయ భద్రత, డేటా గోప్యతపై ఆందోళన కారణంగా నిషేధించిన చైనా యాప్‌లు తిరిగి భారత్‌లోకి వచ్చేశాయి. యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి మళ్లీ విడుదలయ్యాయి.ఆ యాప్‌లలో కొన్నింటికి యాజమాన్య హక్కులు మారగా.. మరికొన్ని చైనా కంపెనీలుగానే కొనసాగుతున్నట్లు సమాచారం.భద్రతా సమస్యల కారణంగా 2020లో దాదాపు 267 చైనా యాప్‌లపై భారత్ నిషేధం విధించింది. సరిహద్దులోని గల్వాన్ వద్ద భీకర ఘర్షణ తర్వాత దేశంలో చైనా తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత్ ఈ చర్యలు తీసుకుంది. అయితే ఇప్పుడు ఆ యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి తిరిగి భారత్‌లో విడుదలయ్యాయి. గతంలో నిషేధించిన యాప్‌లలో 36 అప్లికేషన్లు తిరిగి భారత్‌లోకి వచ్చాయి. వాటిలో కొన్ని బ్రాండింగ్, లోగోల్లో చిన్న మార్పులు చేసి తీసుకొచ్చారు.

# మరోసారి కులగణన

రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.



## మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన మోదీ

ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## ఆందోళనకారులపై ఉక్కుపాదం

వ్యవహరించిందని, ఆందోళనకారులను హత్యలు చేయించదని, అప్పటి ప్రభుత్వంపై ఐక్యరాజ్యసమితి సంచలన వ్యాఖ్యలు చేసింది. అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హత్య చేసినట్లు, దాడులు జరిపినట్లు పేర్కొంది. అవి మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాలని అభివర్ణించింది. ఐరాస స్పందనను అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. 2024లో జులై, ఆగస్టు నెలల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన విచారణ ఆధారంగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నాయి. ఆ సమయంలో సుమారు 1400 మంది ఆందోళనకారులు చనిపోయినట్లు వెల్లడించాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రస్తుతం హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. బంగ్లాదేశ్‌కు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ గతంలో అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు పలువురు మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలటరీ అధికారులపైనా అరెస్టు వారెంట్‌లు జారీ అయ్యాయి. అలాగే ఆమెను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

## 'నీట్' నిర్వహణ తీరుపై జోక్యం చేసుకోలేం

గ్రేడ్‌లు మెరుగుపరుచుకొనేందుకు అవకాశం కలుగుతోందని పిటిషనర్ పేర్కొన్నారు. కానీ, నీట్ (యూజీ) అభ్యర్థులకు మాత్రం కేవలం ఒకే ఛాన్స్ ఉందని.. వారికీ ఒకటి కంటే ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని అభ్యర్థించారు.దీనిపై స్పందించిన సీజే ధర్మాసనం ఇది ప్రభుత్వం తీసుకోవాల్సిన విధానపరమైన నిర్ణయమని పేర్కొంటూ ఆ పిటిషన్‌ను కొట్టివేసింది.

## పోలింగ్ డేటా భద్రతలో తప్పిదాలకు తావులేదు

స్పందించారు. ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించారు. "పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో సహా లక్షలాది మంది సిబ్బంది పోలింగ్ డేటాలో పాలు పంచుకుంటారు. కాబట్టి, పొరబాటు జరగడానికి ఆస్కారం ఉండదు. ఈసీ నిష్పక్షపాతంగా ఉండే వ్యవస్థ. అత్యంత నమ్మకమైనది. ఎవరైనా తప్పు చేస్తే మా వ్యవస్థ సహించదు. పోలింగ్ డేటా వ్యవస్థ పకడ్బందీగా ఉంది. ఎటువంటి తప్పిదాలకు తావులేదు" అని 'లోక్‌సభ 2024 అట్లాస్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పేర్కొన్నారు. సార్వత్రిక సమరానికి సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన పోలింగ్ డేటాలో తేడాలు ఉన్నాయంటూ ఇటీవల ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.

## 'ఉచితా'లతో ప్రజలు సోమరులవుతారు

జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేందప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## బర్డ్‌ఫ్లూపై తెలంగాణ అప్రమత్తం

### ప్రజలు చికెన్ తక్కువగా తినాలని సూచనలు
### ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు



**హైదరాబాద్(జనంసాక్షి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుండటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడించారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు

## అసమానతల నిర్మూలనకే ఎస్సీ వర్గీకరణ

ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, లక్ష్మీకాంతరావు, అడ్లూరి లక్ష్మణ్, మందుల సామెల్, వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు తదితరులు ఇవాళ హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రి వారికి దిశానిర్దేశర చేశారు. ఇతరులు సృష్టించే అపోహలను, అనుమానాలను నమ్మి ప్రజలు ఆందోళనకు గురికాకుండా చూసే బాధ్యత ఎమ్మెల్యేలది, మాదిగ సామాజిక వర్గ నాయకులదేనన్నారు. వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ మద్దతుగా నిలిచిందని మంత్రి గుర్తు చేశారు. 2006 నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులో, 2024 ఆగస్ట్ ఒకటిన తీర్పు వచ్చిందని, తీర్పు వచ్చిన గంట లోపలే వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఆ వెంటనే కేబినెట్ సబ్ కమిటీ, ఆ తర్వాత వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించారన్నారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా, జనాభా, విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, సామాజిక స్థితిగతులను కమిషన్ అధ్యయనం చేసిందని తెలిపారు. అన్నిరకాల విశ్లేషణ, అధ్యయనం తర్వాత శాస్త్రీయంగా రూపొందించిన రిపోర్ట్‌ను అందించిందన్నారు. ఇది కాంగ్రెస్ కమిట్‌మెంట్ అని, సీఎం రేవంత్‌రెడ్డికి మాదిగల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ప్రజలకు చెప్పాలన్నారు. ప్రతి కులానికి న్యాయం చేసేలా వర్గీకరణ ఉందని మంత్రి తెలిపారు. అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ వన్‌లో, 18 కులాలను గ్రూప్2లో, కొంత మెరుగ్గా ఉన్న కులాలను గ్రూప్3లో చేర్చాలని కమిషన్ సూచించిందన్నారు. మాదిగ, మాదిగ సామాజిక వర్గాల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరుతున్న ఈ తరుణాన్ని పండుగలా జరుపుకోవాలని సూచించారు.

## గాజాను స్వాధీనం చేసుకుంటాం

ప్రతిపాదనను మాత్రం జోర్డాన్ రాజు తిప్పి కొట్టారు. వారిని అక్కడినుంచి పంపించ కుండా గాజాను తిరిగి నిర్మించాలన్నారు. ట్రంప్ ప్రతిపాదనపై అరబ్ దేశాలు రియా ద్‌లో చర్చిస్తాయన్నారు. అమెరికా గాజాను స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనను గత వారం తొలిసారి ట్రంప్ బయటపెట్టారు. నాడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తో భేటీ అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. దానిని స్వాధీనం చేసుకొని.. ఓ వెకేషన్ ప్రదేశంగా (రివేర) అభివృద్ధి చేస్తామని వ్యాఖ్యానించారు. నాడు నెతన్యాహు కూడా దీనిని ఓ విప్లవాత్మక ఆలోచనగా అభివర్ణించారు. హమాస్ మాత్రం ట్రంప్ ఆలోచనలను తీవ్రంగా తప్పుపట్టింది. "కొనుగోలు చేసి.. అమ్మడానికి గాజా స్థిరాస్తి కాదు. అది మా పాలస్తీనాలో విడదీయలేని భాగం" అని పేర్కొంది.ఈ ప్రకటనకు ముందు గాజాలో యుద్ధం కారణంగా నిరాశ్రయులైన పాలస్తీనీయులకు అరబ్ దేశాలు ఆశ్రయం కల్పించాలని ట్రంప్ ప్రతిపాదించారు. అయితే, ఈ ప్రతిపాదనను ఆయా దేశాలు ఖండించాయి. తమ మిత్రదేశమైన ఈజిప్ట్, జోర్డాన్‌లు శరణార్థులకు ఆశ్రయం ఇస్తాయని శ్వేతసౌధం ప్రతినిధి కారోలైన్ లెవెట్టి తెలిపారు. మరోవైపు.. దీనికి వారు నిరాకరిస్తే అమెరికా నుంచి అందే సాయం నిలిపివేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ బెదిరింపుల నేపథ్యంలోనే అబ్దుల్లా 2 ట్రంప్‌తో భేటీ అయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం



అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

## ట్రంప్ వ్యాఖ్యలకు మేం వ్యతిరేకం

**బీజింగ్(జనంసాక్షి):**గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా చైనా ట్రంప్ వ్యాఖ్యలను ఖండించింది."గాజా ప్రాంతం పాలస్తీనీయులదే అక్కడినుంచి వారిని బలవంతంగా తరలించేందుకు మేం వ్యతిరేకం" అని స్పష్టం చేసింది. అలాగే అరబ్ లీగ్ నుంచి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తమైంది. వారిని తరలించడం ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించింది. గాజాలో ఉన్న దాదాపు 20 లక్షల మంది పాలస్తీనా వాసులంతా పశ్చిమాసియాలోని వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లి శాశ్వతంగా స్థిరపడితే అమెరికా బాధ్యత తీసుకుని గాజాను పునర్నిర్మించాలని భావిస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ సందర్భంగా ట్రంప్ చెప్పారు. "పాలస్తీనియన్లు వేరేచోట స్థిరపడిన తర్వాత గాజా స్ట్రిప్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ఇజ్రాయెల్ అమర్చిన ప్రమాదకరమైన బాంబులను, ఆయుధాలను నిర్వీర్యం చేసే బాధ్యతను తీసుకుంటుంది" అని వెల్లడించారు. "దాడుల వల్ల అక్కడ నామరూపాల్లేకుండా ధ్వంసమైన భవనాలను పునర్నిర్మిస్తుంది. కాంక్రీటు శిథిలాల కింద అక్కడ ప్రజలు ఉంటున్నారు. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తే అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు, ఇళ్లు లభించేలా చూడవచ్చు" అని ట్రంప్ పేర్కొన్నారు. పునర్నిర్మాణం తర్వాత పాలస్తీనావాసులతో పాటు యావత్ ప్రపంచ ప్రజలకు దానిని ఇస్తామని, అక్కడ అంతులేని అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అప్పుడు నెతన్యాహు కూడా దీనిని ఓ విప్లవాత్మక ఆలోచనగా అభివర్ణించారు. హమాస్ మాత్రం ట్రంప్ ఆలోచనలను తీవ్రంగా తప్పుపట్టింది. "కొనుగోలు చేసి.. అమ్మడానికి గాజా స్థిరాస్తి కాదు. అది మా పాలస్తీనాలో విడదీయలేని భాగం" అని పేర్కొంది.తాజాగా జోర్డాన్ రాజు అబ్దుల్లా 2తో భేటీ అయిన ట్రంప్.. ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు.

## 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది.

**పాస్‌పోర్ట్ పోయినది**

KUNTALA LAXMAN S/o. Kuntala Pochaiah, H.No. 2-87, Chinnapur Village of Buggaram Mandal of Jagtial Dist (T.G) గారికి సంబంధించిన నెంబర్ H6569585 గల పాస్‌పోర్ట్ చిన్నాపూర్ నుండి గోపాల్‌పూర్ కు బైక్ పై వెళ్తుండగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఇవ్వగలరు. సెల్ : 81068 08058

# రాముడి పేరుతో దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**మొయినాబాద్, ఫిబ్రవరి 12(జనంసాక్షి) :** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పైన కొంతమంది రాముడి పేరుతో రామభక్తులు అని చెప్పి దౌర్జన్యాలకు పాల్పడి దుర్భాషలాడుతూ తిట్టడం బాధాకరమని అలాంటి దొంగ రామభక్తుల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశాడు. చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకుడు నివాసం దగ్గరికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి శంకరపల్లి మండల కార్యదర్శి పి సుధీర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ కన్య గారి నరసింహారెడ్డి సుధాకర్ గౌడ్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య వెంకటయ్య మల్లేష్ నాయకులు రఘురాం నారాయణ మధు తదితర నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశం సకల మతాలకు నిలయమైన దేశం అని ఆయన గుర్తు చేశారు ఇలాంటి దేశంలో రాముడి పేరుతో రాజకీయాలు రాముడు పేరుతో దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఇది ముమ్మాటికీ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. రాముడు అనే వాడు అందరివాడని కేవలం హిందూ మత వాదులు కొందరికే పరిమితం చేసి రాముడి పేరుతో ప్రజలను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు నిజమైన రామ భక్తులు ఎవరు కూడా ఇతరుల మీద దాడి చేయరని రామరాజ్యం స్థాపన అంటే దౌర్జన్యాలు కాదు అని ఆయన హితవు పలికారు రామరాజ్యంలో కష్టాలు కన్నీళ్లు మహిళలపై హింస అత్యాచారాలు ఉండవని ఈ దేశంలో అన్ని జరుగుతున్నాయని దీనిని ఎలా రామరాజ్యం అంటామని ఆయన అన్నారు నిజమైన రామ భక్తులు దేశభక్తులు కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు దాడికి పాల్పడిన వ్యక్తులపైన కఠినమైన చర్యలు తీసుకొని శిక్షించాలని మరోసారి దేశంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కాంతారావు



**జుక్కల్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం శాసనసభ్యుడు తోట లక్ష్మి కాంతారావు బుధవారం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో మాదిగ ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ముందుకు రాకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి వర్గీకరణ అంశంపై ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి, వర్గీకరణకు చట్టభద్దత కల్పించడానికి శాసన సభలో చర్చించి, షెడ్యూల్ కులాలకు ఏ.బీ.సీ కేటగిరీలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ, మాదిగ ఉప కులాల తరపున ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై జనం హర్షం చేస్తున్నారని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆయనతో పాటు వివిధ నియోజకవర్గ శాసనసభ్యులు ఉన్నారు.

# అప్పె నగేష్‌కు డాక్టరేట్



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** హైదరాబాదులోని ప్రతిష్టాత్మకమైన సి.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మహబూబాబాద్ పట్టణా నికి చెందిన అప్పె నగేష్ కు అన్నామలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీ ని ప్రదానం చేసింది. శ్రీ అప్పె నగేష్ కొంతకాలం పాటు మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకులుగా విధులు నిర్వహించారు. మిషిన్ లెర్నింగ్ సహాయంతో "టమాటా పంటల పక్వాన్ని మరియు వచ్చే వ్యాధులను ముందస్తుగా గుర్తించే ప్రక్రియ" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయన ఈ డాక్టరేట్ డిగ్రీ ని అందుకున్నారు. నగేష్ ఇప్పటికే వివిధ పత్రికలలో మరియు జర్నల్లలో కంప్యూటర్ సైన్సుకు సంబంధించిన వ్యాసాలను రాశారు. అప్పె నగేష్ డాక్టర్ డిగ్రీ సాధించడం పట్ల ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శివారెడ్డి స్థానిక నాయకులు ఎడ్ల వేణు, లెనిన్, డా. ప్రమోద్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సాయి సృజన్, సాహితీవేత్త డాక్టర్ ఎస్. శ్యాం ప్రసాద్ లు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# శివరాత్రికి శైవాలయాల్లో ఏర్పాట్లు

- ఆలయ పరిసరాల్లో మద్యం అమ్మకాలపై దృష్టి
- అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో అన్ని శైవక్షేత్రాల్లో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. శైవాలయాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆలయాల దగ్గర ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలి. మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలని తెలిపారు. మహాశివరాత్రి ఏర్పాట్లపై మంత్రి దేవాదాయశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర రామలింగేశ్వరస్వామి, ఏడుపాయల వనదుర్గాభవానీ అమ్మవారు, రామప్ప, మేళ్లచెరువు, పానగల్లు, పాలకుర్తి, వేయి స్తంభాల గుడి, కాశీబుగ్గ, భద్రకాళి తదితర ఆలయాల్లో అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ' అందుకోసం ప్రత్యేకంగా గస్తీ ఏర్పాటు చేయాలి. అన్ని ఆలయాలను సమన్వయం చేసేందుకు హైదరాబాద్‌లో ఎండోమెంట్ కమిషనరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలి. గోదావరి, ఇతర నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి కార్యక్రమం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో అన్ని ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిపేందుకు జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులతో సమన్వయం అవసరం' అని మంత్రి సూచించారు.

## సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించండి

- కేంద్ర మంత్రికి ఎంపీ డికె అరుణ వినతి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** గిరిజన ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని– ఢిల్లీలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను పాలమూరు ఎంపీ. డి కే అరుణ ఇతర ఎంపీలతో కలిసి విజ్ఞప్తి చేశారు.సంత్ సేవాలాల్ జయంతిని దేశ వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ భేటీలో కార్యక్రమంలో ఎంపి. అరుణతో పాటు ఎంపిలు రఘునందన్ రావు, కొండావిశ్వేశర్ రెడ్డి, గడ్డం నాగేష్ , మాజీ ఎంపీ సీతా రాం నాయక్, పార్టీ ఎస్టీ మోర్చా నేతలు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడిన ఏడుగురు విలేకరుల అరెస్ట్

- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు




**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** విలేకరుల ముసుగులో వాహనాలను ఆపి బెదిరింపులకు గురిచేసి వాహనదారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడిన ఏడుగురిని నీల్వాయి పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నాడు మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు నిందితుల వివరాలను వెల్లడించారు. ఆదివారం వేమనపల్లి మండలం సంపుటం గ్రామంలో ఇద్దరు వ్యక్తులు 6 ఎడ్లను కొనుగోలు చేసుకుని ఒక మహేంద్ర వ్యాన్ లో పెద్దపల్లి పశువుల సంతకు అమ్ముకొనుటకు తీసుకెళుతుండగా తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఒక ఫోర్డ్ కార్‌లో 7 గురు విలేఖరులు చొప్పదండి జనార్ధన్, తుంగ రమేష్, మాసాని రమేష్ రిపోర్టర్, తోడేటి సంతోష్, జిల్లపల్లి పోచం, తగరం వెంకటేష్, దొబ్బల విష్ణు కలిసి వేమనపల్లి వైన్స్ షాప్ దగ్గరలో పశువుల వ్యాను అడ్డగించి తాము విలేకరులమని అందులో ఆవులు ఉన్నాయని, పరిమితికి మించి తీసుకుపోతున్నారని బెదిరించినట్లు ఆయన తెలిపారు . వ్యాన్ సీజ్ చేపిస్తామని, జైలుకు పంపిస్తామని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేశారని పేర్కొన్నారు. వ్యాన్ యజమానులు డబ్బులు ఇవ్వడానికి ఒప్పుకోకపోవడంతో పోలీస్ వారికి సమాచారం ఇస్తున్నామని చెప్పి, మా ఏరియా లో పశువుల కొనుగోలు చేయకూడదని హెచ్చరించినట్లు తెలిపారు . అంతకుముందు 10 రోజుల క్రితం ఫిర్యాదుదారుల బంధువుల నుండి గేదెల వ్యాన్‌ను ఆపి 3 లక్షలు డిమాండ్ చేయగా అప్పుడు భయపడి 25 వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించరని తెలిపారు.ఒకసారి దున్నపోతులను కొనుగోలు చేసి అమ్ముకోవడానికి వెళ్తుండగా ఆపి 15 వేలు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని అన్నారు. గోదావరిఖనికి చెందిన జక్కుల శ్రీధర్, మొగిలి అనిల్ ఇద్దరి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి ఏడుగురు నిందితుల వద్ద నుంచి ఒక కారు, 90 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

# 15 నుంచి ఆటో డ్రైవర్లు నిరసనలు

- ఇచ్చిన హామీల అమలుకు డిమాండ్



**హైదరాబాద్, ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ ఆటో డ్రైవర్స్ ఐకాస ఆందోళనకు సిద్ధమవుతోంది. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల కార్యక్రమాలతో పాటు 24న అన్ని రాజకీయ పార్టీలతో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఐకాస కన్వీనర్ వెంకటేశం తెలిపారు. ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. సమస్యలపై సమ్మెకు పిలుపునిస్తే.. ఇంటికి పిలిపించి చర్చించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12వేలు ఇస్తామని ఇప్పటికీ ఆ పథకం అమలు చేయలేదన్నారు. మరో వైపు మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారన్నారు. బ్జడెట్ సమయంలో ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పదో తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలి

- డీఈవో పాణిని



**మంగపేట ఫిబ్రవరి 12(జనంసాక్షి) :** మార్చిలో నెలలో నిర్వహించేటువంటి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు వంద శాతం ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాధికారి పాణిని అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల ఏ విధంగా చదువుతున్నారు. విద్యార్థుల శక్తి సామర్థ్యాన్ని స్వయంగా ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పి హై స్కూల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో తప్పనిసరి స్పెషల్ క్లాసులను నిర్వహిస్తూ ఈవినింగ్ స్నాక్స్ విద్యార్థిని విద్యార్థులకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి పొదెం మేనక తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు





- పూర్తయిన సిసి రోడ్లు డ్రైనేజ్ ల పరిశీలన...
- భద్రకాళి బండ్ పై సుందరీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశం..

**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 12(జనంసాక్షి):** నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.వరంగల్ పరిధిలోని స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మిత పనులను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్మాణాలు ఉన్నాయో లేదో కొలతలు వేసి పొడవు వెడల్పు లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏం జీ ఏం జంక్షన్ చేతి లో పాప స్టాచ్యు వద్ద, 21 వ డివిజన్ ఎల్బి నగర్ రహ్మత్ పుర తో పాటు 19 డివిజన్ కాశీ బుగ్గ ప్రాంతాల్లో నిర్మిత సి సి రోడ్ లను, ఎనుమాముల బాలాజీ నగర్ జంక్షన్ ఫౌంటెన్ ఏర్పాటు పనులు, ఆర్ టి ఓ ఆఫీసు వెనుక వైపు సాయినగర్ కాలనీ లో సి సి రోడ్ లు, డ్రైన్ లు, పెన్షన్ పుర లో సి సి రోడ్ పనులను, ఉర్సు గుట్ట ప్రాంతంలో గల ఎస్టీపి అప్రోచ్ రోడ్ పూర్తయిన పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ బండ్ పై సుందరీకరణ పనులను జనవరి లోగా పూర్తి చేయాల్సి ఉండగా ఇంకను పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ నెల చివరి లోగా కాంట్రాక్టర్ పూర్తి చేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ శ్రీనివాస్,డిఈ లు రంగారావు, కృష్ణ మూర్తి, రవి, కిరణ్, రాజ్ కుమార్, ఏఈ లు రాగి శ్రీకాంత్, హబీబ్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి




**నస్పూర్, ఫిబ్రవరి 12, (జనంసాక్షి):** సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కి తెలియజేశారు.కార్మికుల సమస్యలపై చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల మారుపేర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు.11వ వేజ్ బోర్డులో పెరిగిన పెన్షన్ ను ఏరియర్స్ రూపంలో రిటైర్డ్,మరణించిన ఉద్యోగులకు చెల్లించాలన్నారు.శ్రీరాంపూర్ ఏరియాలో నూతన భూగర్భ గనులను ఏర్పాటుచేసి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఎస్ఆర్పి 1,ఆర్కె 6,ఆర్కే న్యూటెక్ గనుల జీవితకాల పరిమితిని పెంచాలని తెలిపారు.నూతన క్వార్టర్లను నిర్మించాలన్నారు. గనులలో టెక్నీషియన్ కొరత లేకుండా చూడాలని, నాణ్యమైన పనిముట్లను,షూ లను అందించాలన్నారు.వేసవికాలం దృష్ట్యా ఏరియాలో నిర్మిస్తున్న గ్రావిటీ వాటర్ ఫిల్టర్ ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేసే పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఆర్కే 8 డిస్పెన్సరీని 50 పడకల ఆసుపత్రిగా నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్,ఆర్కే 7 ఫిట్ సెక్రటరీ రాజు నాయక్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో....

పువ్వులా బ్రతకాలోయ్
నవ్వులూ చిందాలోయ్
పొంకాలు ప్రదర్శించాలోయ్
పరిమళాలు ప్రసరించాలోయ్
అందాలను ఆలోకింపచేయాలోయ్
ఆనందాలు అందేటట్లుచూడాలోయ్
కాంతులు వెదజల్లాలోయ్
కన్నులు తెరిపించాలోయ్
సుకుమారంగా ఉండాలోయ్
సున్నితంగా మెలగాలోయ్
రమ్యంగా కనిపించాలోయ్
సౌమ్యంగా ప్రవర్తించాలోయ్
రంగులు చూపించాలోయ్
చెంగులు వేయించాలోయ్
హంగులు కలిపించాలోయ్
పొంగులు ప్రదర్శించాలోయ్
సుర్యునిలా కిరణాలు వెదజల్లాలోయ్
జగతినెల్లా జాగృతము చేయాలోయ్
చంద్రునిలా పిండివెన్నెల కురిపించాలోయ్
చల్లదనంతో ప్రాణుల సంబరపరచాలోయ్
ఉయ్యాల ఊగాలోయ్
సయ్యాట ఆడాలోయ్
మకరందము ముట్టచెప్పాలోయ్
మదులను మురిపించాలోయ్
పిందెలు తొడిగించాలోయ్
ఫలాలు పండించాలోయ్
ప్రకృతిని తలపించాలోయ్
పురుషుడిని పరవశపరచాలోయ్
ఎంతకాలం బ్రతికావని లెక్కకాదోయ్
ఎంతబాగా జీవించావనేది ముఖ్యమోయ్
ఏమిచేసినా ఫలితాలు ఇవ్వాలోయ్
ఎక్కడకేళ్ళినా గుర్తింపు పొందాలోయ్
గమ్యాలను చేరుకోవాలోయ్
సుఖాలను అనుభవించాలోయ్
విజయాలను అందుకోవాలోయ్
జీవితాలను సఫలంచేసుకోవాలోయ్
ఆనాడే బ్రతుకు
అందాలమయము ఆనందభరితము
అప్పుడే జీవితము
సార్ధకము సంపూర్ణము



గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

# పార్లమెంట్ తగ్గి మళ్లీ పెరుగుతోంది!



2024 పార్లమెంట్ ఎన్నికల్లో పీఎం మోడీ గ్రాఫ్ తగ్గింది. 2014,2019 ఎన్నికల అనంతరం ఒకేసారి ప్రధాని మోడీ గ్రాఫ్ పెరుగుతూ పోతూ... అయన లో ఓవర్ కాన్ఫిడెన్స్ పెరిగింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అబ్కిబార్ 400పార్ నినాదం ఇచ్చి విస్తృత ప్రచారం చేసినా 250 సీట్లు పార్ కూడా కాలేదు! బీజేపీ కి సింగిల్ గా కేవలం 240 స్థానాలు దక్కి, స్వంతం గా ప్రభుత్వం ఏర్పాటు ధీమా పోయింది. రాజ్యాంగం మార్చే బీజేపీ లోని కొందరి మాటల కుట్ర కు తెరపడింది. ఎన్డీఏ లో ప్రధాన మిత్రులు అయిన ఏపి లో టిడిపి సిఎం చంద్రబాబు నాయుడు, బీహార్ లో సిఎం నితీష్ కుమార్ ల మద్దతు తో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చింది! కాస్త మోడీ దూకుడు కూడా తగ్గింది! అయితే ఇదే నేపథ్యం లో వచ్చిన హర్యానా ఆ తర్వాత మహారాష్ట్ర, ఇప్పుడు డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం తో మళ్ళీ పీఎం మోడీ గ్రాఫ్ పెరిగినట్లు అయింది. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలు అయితే పూర్తిగా పీఎం మోడి ఫేస్ ను ముందు పెట్టే ఎన్నికలు గెలిచింది బీజేపీ! కనీసం సీఎం ఎవరూ అనేది కూడా పేరు ముందుకు తీసుకుని రాలేదు! మోడీ డిల్లీ ఎన్నికలు పూర్తి అయి ఫలితాలు రాక ముందే విదేశీ పర్యటనకు వెళ్లారు.

**బీజేపీ కి మోడీ ఒక్కరే దిక్కు!**

పీఎం నరేంద్ర మోడీ ఒక్కరే బీజేపీ కి జాతీయ స్థాయిలో దిక్కు అనే పరిస్థితి ఉన్నది. డిల్లీ విజయం బీజేపీ లో నూతన ఉత్సాహంను ఉరకలు వేసే విధంగా చేసింది. డిల్లీ నుంచి ఇక తదుపరి తెలంగాణ లోనే అధికారం అనే విధంగా బీజేపీ నేతలు చెబుతున్నారు. బీజేపీ గెలుపు కోసం ఏపి సిఎం చంద్రబాబు నాయుడు డిల్లీ వెళ్లారు. అయన ప్రచారం చేసిన ప్రభావం తెలుగు ఓటర్ల మీద పడింది అంటారు. చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీ, ఏపి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన సేన పార్టీ, బీజేపీ కలిసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ లో పోటీకి రెడీ అయిపోతున్నారు. ఒంటరిగా బీజేపీ తెలంగాణ లో పోటీ చేసే అంత సీన్ లేదు!

**తెలంగాణలో బీజేపీ కి పబ్లిక్ ఫేస్ ఎక్కడ?**

రాష్ట్రం ను ప్రభావితం చేసే ఫేస్ లేదు. అంతటి పబ్లిక్ ఫేస్ బీజేపీ లో ఎంతో మంది పదవులు పొందినప్పటికీ , ఆయా వారి వారి ప్రాంతాలకు పరిమితం అయ్యారు. ఇక బిఆర్ఎస్ రెండు పర్యాయం లు అధికారంలో ఉండి, ఒకసారి అధికారం కొల్పోయినప్పటికి, పెద్దగా ప్రతిపక్ష పార్టీ పాత్ర లో రాణించలేక పోతున్నది. బిఆర్ఎస్ పార్టీ కి ఇంకా గ్రౌండ్ లెవల్ క్యాడర్ స్ట్రాంగ్ గా ఉన్నారు. కాని వారికి సరైన దిశా నిర్దేశం లేదు! పార్టీ నీ క్యాడర్ ను కాపాడుకుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఏస్ పోటీ ఇవ్వగలదు. ప్రస్తుతం జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకుండా ఆ పార్టీ తన సంస్తాగత నాయకత్వం బలహీనతను బయట పెట్టింది ..అనక తప్పదు. హిందీ పట్టిలో మాదిరి సౌత్ ఇండియా లో బీజేపీ అంత తొందరగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదు. మోడీ గ్రాఫ్ ఇక్కడ అమాంతం పెరిగిపోయింది అనుకుంటే తప్పిదమే అవుతుంది. నిజానికి డిల్లీ లో ఆమ్ పార్టీ ఓటమి, బీజేపీ గెలుపు రెండూ కూడా మాజీ సిఎం కేజ్రీ వాల్ స్వయం కృతాపరాదం,ఋ పంజాబ్ మీద ప్రభావం!ఋరేపు ఈ ప్రభావం పంజాబ్ మీద పడే అవకాశం లేకపోలేదు. మహారాష్ట్ర లో మాజీ సిఎం షిండే లాగ పంజాబ్ లో ఎవరైనా అవతరించిన ఆశ్చర్యపడాల్సింది ఉండదు! బీజేపీ కి రెండే రెండు అసెంబ్లీ సీట్లు ఉన్నా, పంజాబ్ లో ఖేలా చేయడానికి నైతికత అనేది బీజేపీ కి ఏమీ అడ్డురాదు. ఆ పార్టీ కి కావాల్సింది డబుల్ ఇంజన్ సర్కార్, దాని కోసం, దేశంలో ఏకఛత్రాధిపత్యం ఏమైనా చేస్తారు. ఈ అన్ని సవాళ్లను ఆమ్ పార్టీ, ముఖ్యంగా కేజ్రీ వాల్ ఎదుర్కోడానికి సిద్ధం కావాలి! డిల్లీ గెలుపు అనంతరం కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది, అనే పీఎం వ్యాఖ్యలు సరికావు, ప్రజాస్వామ్య దేశంలో పార్టీల గెలుపు ఓటములు సహజం! రాజ్యాంగం మనల్ని దిశా నిర్దేశం చేస్తుంది. ఎన్నికల ప్రక్రియ అనంతరం దేశం ను, రాష్ట్రాలను పాలకులు నడిపించాలి. పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి నీ చూడాలి! ప్రతీ ఒక్కరికీ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛగా జీవించే హక్కును అందించాలి! ఆ మేరకు కృషి జరగాలి! పగలు , ప్రతీకారాలు తగవు ! అధికారం శాశ్వతం కాదు ! ఈరోజు నీవు ఉన్న చోటే.. రేపు ఇంకొకరు , నీవు ఊహించని వారు వచ్చి చేర వచ్చు !2029 లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పీఎం కావచ్చు ! అడ్డుకట్ట వేయలేని నేటి పీఎం మోడీ ప్రభంజనం కు ఇండియా కూటమి అడ్డుకట్ట వేస్తుందేమో?



- ఎండి .మునీర్, సీనియర్ జర్నలిస్టు , విశ్లేషకులు ,9951865223

# సంకెళ్లు వేసి యుద్ధ విమానంలో తిప్పటమా?

భారత బహిష్కృతులకు అమెరికా సంకెళ్లు వేయడం అమెరికా భారతీయులను అవమానించటమే! దానిని మోడీ పాలన యొక్క సమర్థన చేయడం , ప్రజా ప్రతిపక్ష ఆందోళనల' ను ప్రక్కన పెట్టి, మానవ హక్కులను కొల్లగొట్టటాన్ని (సోమర్‌సాల్ట్) ఖండించ వలసిందే! ఫిబ్రవరి 6న, భారీ సి-17 అమెరికా (యు ఎస్) సైనిక విమానంలో బహిష్కరణకు గురైన భారతీయులను వారి చేతికి సంకెళ్లు వేయడం మరియు బంధించడంపై భారత పార్లమెంటు ఉభయ సభలలో అపూర్వమైన నిరసనల మధ్య, విదేశాంగ మంత్రి జై శంకర్ అమెరికా( యు ఎస్) చర్యను ప్రామాణిక నిర్వహణ విధానంగా సమర్థించారు. అమెరికా(యుఎస్) నుండి అక్రమ భారతీయ వలసదారులను బహిష్కరించడం కొత్త పరిణామం కాదనీ, ఇది గతం నుండి కొనసాగుతున్న ప్రక్రియ అనీ నిరసన తెలిపిన సభ్యులకు ఆయన తెలియజేశారు. మరియు ఈ సందర్భంగా వివిధ కాలాల్లో బహిష్కరణకు గురైన వారి డేటాను ఉటంకిస్తూ, 2009 నుండి, మొత్తం 15,756 అక్రమ భారతీయ వలసదారులు భారతదేశానికి బహిష్కరించబడ్డారని, 2019లో అత్యధికంగా 2042లో బహిష్కరణకు గురయ్యారని అన్నారు.



అయితే, 104 మంది బహిష్కరణకు గురైన వారి కాళ్లకు సంకెళ్లు మరియు చేతికి సంకెళ్లు వేసి, 42 గంటల పాటు సైనిక విమానంలో "కాళ్లకు తాడులతో" నిర్బంధించి తీసుకొచ్చారు. అడ్డుకున్న మహిళలు మరియు పిల్లలతో సహా వారి పట్ల అమానవీయమైన ప్రవర్తించిన వివరాలు ఆ తర్వాత బయటకు వచ్చాయి. దీని తరువాత, ఫిబ్రవరి 7న, 104 మంది అక్రమ వలసదారుల నిర్వహణపై అమెరికా పరిపాలనతో "ఆందోళనలను నమోదు చేసినట్లు" మోడీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయితే, వార్తా పత్రిక నివేదికలు తప్ప, ఈ అంశంపై భారతదేశం అధికారిక దౌత్యపరమైన నిరసనకు సంబంధించిన సమాచారం ఇప్పటికీ పబ్లిక్ డొమైన్‌లో లేదు. ఢిల్లీలోని అమెరికా ( యుఎస్) రాయబార కార్యాలయం దీనికి సంబంధించి ఎటువంటి సమాచారం కానీ ,వివరాలు కానీ,ఏమీ విడుదల చేయలేదు.

అదే సమయంలో, ట్రంప్ నేతృత్వంలోని అమెరికా(యుఎస్)పాలనలో తప్పిదంగా ఉంటూ, హేయమైన బహిష్కరణ విధానాన్ని ప్రామాణిక నిర్వహణ విధానం(స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్- ఎస్‌వోపీ)గా సమర్థించడంలో భారత ప్రభుత్వం ఆలస్యంగా 'ఆందోళనల జెండా' ఎగుర వేయడం, ప్రతిపక్ష పార్టీల నుండి అపూర్వమైన నిరసనలు మరియు దేశవ్యాప్తంగా ప్రజల ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకుని చూడాలి. ఆమోదించబడిన అంతర్జాతీయ విధానాల ప్రకారం, పత్రాలు లేని వలసదారుల బహిష్కరణకు సైనిక విమానాలను ఉపయోగించడం తరచుగా చేయడం సుదీర్ఘకాల సాంస్కృతిక మూలాలు ఉన్న దేశాన్ని భయపెట్టడంగా పరిగణించబడుతుంది. అందువల్ల ఇటువంటి పద్ధతులు సాధారణ పరిస్థితిలో చాలా అరుదుగా ఉపయోగించబడుతుంది. అందుకే కొలంబియా, బ్రెజిల్ లాంటి లాటిన్ అమెరికా దేశాలు తమ పౌరులను సైనిక విమానాల్లో బహిష్కరించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తమ పౌరులను గౌరవప్రదంగా పంపాలని ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. తక్కువ-ఆదాయ దేశం అయినప్పటికీ, సైనిక విమానంలో వారి పౌరులను బహిష్కరించడంపై తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, కొలంబియా, వారిని తిరిగి తీసుకురావడానికి అమెరికా (యూఎస్ )కు పౌర విమానాన్ని పంపింది.

అందుకే, కొలంబియా గౌరవప్రదమైన బహిష్కరణను డిమాండ్ చేసినప్పుడు, ఫాసిస్ట్ మోడీ ప్రభుత్వం జూనియర్ అమెరికాకు భాగస్వామిగా ఉండి, అదే సమయంలో, అమెరికా(యుఎస్)కి చెందిన దళారీగా భారతీయ పౌరుల పట్ల అమానవీయమైన విషయాన్ని గౌరవప్రదమైనదిగా ప్రవర్తించడంగా సమర్థిస్తోంది. కొలంబియా మరియు బ్రెజిల్ చేసినట్లుగా, భారత పౌరులను రవాణా చేయడానికి సాధారణ వాణిజ్య విమానాలు లేదా చార్టర్డ్ పౌర విమానాలను ఉపయోగించడం కోసం భారతదేశం అమెరికా (యు ఎస్)తో బేరసారాలు చేసి ఉండాలి. బదులుగా, అమెరికా (యు ఎస్) సామ్రాజ్యవాదానికి దాని దాస్యం ఫలితంగా సామ్రాజ్యవాద యజమాని భారతీయులను "నేరస్థులు", "హంతకులు", "మాదక ద్రవ్యాల వ్యాపారులు" మరియు ఇతర హేయమైన చర్యలకు పాల్పడిన వారిలా వ్యవహరిస్తున్నారు. ఇది దేశాన్ని, దేశ ప్రజలను అవమానించడమే. కేవలం మొదటి బ్యాచ్ భారతీయుల బహిష్కరణ మాత్రమే జరిగింది. అమెరికా (యు ఎస్ )లో ఇప్పటికే దాదాపు 7,25,000 మంది డాక్యుమెంట్ లేని భారతీయులు ఉన్నారు. హాస్యాస్పదంగా, మోడీ పాలన 2047 నాటికి భారతదేశం, విశ్వ గురువు మరియు విక్షిత్ భారత్‌గా రూపొందుతుందని, అంతర్జాతీయ అధ్యయనాలు మరియు నివేదికల ప్రకారం, ప్రపంచంలోని 50% కంటే ఎక్కువ మంది "పూర్తి పేదరికంతో"తో, భారతదేశం ఇప్పుడు "ప్రపంచ పేదరికం యొక్క కోటగా" మరియు అపూర్వమైన నిరుద్యోగంతో, నిరుద్యోగం యొక్క "బంజరు భూమి"గా మారుతోంది. ఈ నేపథ్యంలో అభాగ్యులైన భారతీయులు, జీవనోపాధి మరియు మనుగడ కోసం, అనుమతి లేకుండా కూడా అమెరికా(యుఎస్)కు వలస వెళ్ళవలసి వస్తుంది.

ఇంతలో, మోడీ పాలన అమెరికా (యుఎస్ ఏ) సామ్రాజ్యవాదానికి విపరీతమైన దాస్యం, బిజెపిని తన రాజకీయ సాధనంగా ఉపయోగించే దాని స్వంత గురువు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్)యొక్క స్వాభావిక లక్షణం అని గమనించాలి. ఉదాహరణకు, అమెరికా(యుఎస్) సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు చేస్తున్న వీరోచిత పోరాటానికి భారత ప్రజలు సంఘీభావంగా నిలబడి, అమెరికా(యుఎస్) యుద్ధ ప్రయత్నానికి హృదయపూర్వకంగా మద్దతు ఇస్తున్నప్పుడు, అప్పటి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ )అధినేత గోల్వాల్కర్ తన సందేశాన్ని నాటి అమెరికా(యుఎస్) అధ్యక్షుడికి ఇలా పంపారు: "దేవుని దయతో అమెరికా(యుఎస్ఎ) స్వేచ్ఛా ప్రపంచానికి నాయకురాలు. ధర్మం మరియు అధర్మం నేడు ప్రపంచవ్యాప్త యుద్ధంలో నిమగ్నమై ఉన్నాయి. ఈ యుద్ధంలో అమెరికా (యు ఎస్ ఏ) ధర్మం వైపు మొగ్గు చూపుతుంది. నిస్సందేహంగా, నయాఫాసిస్ట్ ట్రంప్ అమెరికా(యుఎస్ఏ)లో అధికారంలోకి వచ్చినందున ఇద్దరి మధ్య ఈ సంబంధం ఇప్పుడు కొత్త ఎత్తులకు చేరుకుంటుంది. ఈ సంబంధం కొత్త క్షితిజాలను(%అవఙవతీ ష్ట్రశీతీఱఓశీఅం%) కోరుతోంది. అమెరికా యుద్ధవిమానంలో నిస్సహాయ , భారతీయ పౌరుల పట్ల భయంకరంగా, గౌరవం లేకుండా మరియు అమానవీయ పద్ధతుల్లో అమెరికా ప్రభుత్వం వ్యవహరించగా ఈ దుర్మార్గ చర్య పట్ల మోడీ పాలన సిగ్గులేని ప్రతిస్పందన, దాని గురువు యొక్క ఈ "సాంస్కృతిక జాతీయవాదం" యొక్క తార్కిక పరిణామం. ఇది తప్పనిసరిగా కులతత్వంతో కూడుకున్న అమెరికా (యు.ఎస్.ఎ) సామ్రాజ్యవాదానికి బానిసగా మోకరిల్లటమే.

దీనికి మరో కోణం కూడా ఉంది. బెంగళూరులో అనారోగ్యంతో ఉన్న తన తల్లిని పరామర్శించినందుకు భారత-అమెరికన్ రాజకీయవేత్త మరియు మాజీ సీటెల్ సిటీ కౌన్సిలర్ "క్షమా సావంత్"కు మోడీ పాలన అన్యాయంగా" వీసా" నిరాకరించడం ఒక ఉదాహరణ. 'సోషలిస్ట్ ప్రత్యమ్నాయ' సభ్యురాలిగా, అమెరికా(యుఎస్)లో పబ్లిక్ ఆఫీస్‌కు ఎన్నుకోబడిన పార్టీ సభ్యురాలు ఆమె మాత్రమే. సీటెల్ కౌన్సిలర్‌గా, ఆమె 2023లో భారతదేశం నుండి కుల-శ్రేష్ఠులు ఆచరించే కుల వివక్ష మరియు అంటరానితనానికి వ్యతిరేకంగా ఒక చట్టాన్ని ఆమోదించింది. అలాగే, కుల వివక్షను నిషేధించిన మొదటి అమెరికా ( యుఎస్) నగరంగా మరియు భారతదేశం వెలుపల ప్రపంచంలోనే మొదటి నగరంగా సీటెల్ నిలిచింది. సహజంగానే, ఇది భారత దేశాన్ని కులతత్వంతో గుర్తించే రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) యొక్క ప్రధాన సైద్ధాంతిక ధోరణికి ఆమె విధానం విరుద్ధం. బిజెపి ప్రభుత్వం 2019 ముస్లిం వ్యతిరేక పౌరసత్వ సవరణ చట్టం (సి ఏఏ) మరియు జాతీయ పౌరసత్వ పట్టిక (ఎన్.ఆర్.సి) ని ఖండిస్తూ "సీటెల్ సిటీ కౌన్సిల్"లో తీర్మానాన్ని ఆమోదించడానికి కూడా ఆమె చొరవ తీసుకున్నారు. అందుకే ఆమెను 'వీసా తిరస్కరణ' జాబితాలో చేర్చేందుకు ఆర్ఎస్ఎస్/బీజేపీ ఆసక్తి చూపుతోంది.

క్లుప్తంగా చెప్పాలంటే, ట్రంపియన్ ప్రభుత్వం భారతీయ పౌరుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం జరిగింది. ట్రంపు ప్రభుత్వం భారతీయుల పట్ల అవమానంగా ప్రవర్తించిన దానికి మోడీ ప్రభుత్వపాలన ట్రంప్ ప్రభుత్వ చర్యపట్ల ఖండించాల్సిన ప్రతిస్పందన లేదు. నయా ఫాసిస్ట్ పాలనల మధ్య అపవిత్ర పొత్తు యొక్క తీరును ఈ సందర్భంలో మనం చూడాలి . ట్రంప్ పరిపాలన సామ్రాజ్యవాద యజమానిగా ఉండగా , మోడీ ప్రభుత్వ పాలన దాని నయా వలసవాద దళారీగా ఉన్నది. ఈ సందర్భంలో, భారతదేశాన్ని విశ్వ గురువుగా మార్చడం మరియు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ( ఆర్ఎస్ఎస్) యొక్క "సాంస్కృతిక జాతీయవాదం" యొక్క డొల్లతనానికి సంబంధించి మోడీ పాలన యొక్క వాక్చాతుర్యం మరియు తప్పుడు ప్రచారం యొక్క నిజమైన సారాంశాన్ని గ్రహించి, ఫాసిస్ట్ పాలన యొక్క స్థూలమైన పేద ప్రజలను విస్మరించడాన్ని బహిర్గతం చేయడానికి మరియు పూర్తిగా ఖండిస్తూ దృఢంగా ముందుకు రావాలని మేము ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. అన్ని రకాల నయాఫాసిస్టులకు వ్యతిరేకంగా 'ప్రపంచంలోని శ్రామిక మరియు అణగారిన ప్రజల ఐక్యత' దృక్పథం నుండి ఐక్యంగా మరియు సంఘీభావంతో ఎదగాలని అమెరికా(యుఎస్) మరియు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రామిక మరియు ప్రజాస్వామ్య ప్రజలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాం.



పిజె జేమ్స్
ప్రధాన కార్యదర్శి
సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్
న్యూఢిల్లీ

మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్

# షబ్- ఏ-బరాత్ ప్రాముఖ్యత..



సర్వశక్తిమంతుడైన అల్లా మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఎ-బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం. ఈరోజు అల్లా తన భక్తుల 'రిజ్క్' (జీవనోపాధి) ని తదుపరి సంవత్సరానికి నిర్ణయిస్తాడు. రాబోయే ఏడాదికి ఎవరు ఏమి సాధిస్తారు? ఎవరికి ఎంత జీవనోపాధి లభిస్తుంది? ఇలా ప్రతి ముస్లిం యొక్క విధిరాత ఈరాత్రి నిర్ణయించబడుతుంది. అల్లాహ్ అందరి పాపాలు క్షమించడమే కాకుండా, ఏడాది పొడవునా చేయవలసిన కార్యాలను కూడా తన సేవకులలో ప్రతి ఒక్కరికీ పంచిపెడతాడు. ప్రతి వ్యక్తి ఏడాదిలో చేసిన పాప-పుణ్యాల లెక్కలు కూడా ఈరాత్రికి అల్లాహ్ ఎదుట ప్రవేశపెట్టబడుతాయి. షబ్ ఎ-బరాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు, పవిత్ర ఖురాన్‌ను పఠిస్తారు. మానవజాతి శ్రేయస్సు కోసం దువా చేస్తారు.

**షబ్ ఎ-బరాత్‌లో వీరికి పాపపరిహారం లభించదు**

ఈ రాత్రికి కొందరికి క్షమాపణ ఎంతమాత్రం లభించదు. అల్లాహ్ క్షమించని తప్పులు చేసేవారు కొందరు ఉంటారు. తల్లిదండ్రులపై కోపంగా ఉన్న వారిపై, బంధువులను బాధపెట్టిన వారు, తన హృదయంలో ఇతరుల పట్ల ద్వేషాన్ని కలిగి ఉండేవాడు, మనుషులతో సరిగా ప్రవర్తించని వారికి క్షమాపణ లభించదు. తన మాట లేదా చేతలతో లేక మరేవిధంగానైనా ఇతరులకు హాని తలపెట్టేవారికి. ఇతరులపై దౌర్జన్యం చేసేవారికి, దయాగుణం- భక్తి లేని వారిని అల్లాహ్ క్షమించజాలడు.

**మన్నింపు లభించే రాత్రి**

ప్రవక్త (స) సతీమణి ఒకసారి అర్ధరాత్రి నిద్రలేచి చూసేసరికి ఆయన కనిపించ లేదు. ఆమె వెతుక్కుంటూ బయటికి వెళ్లింది. జన్నతుల్ బఖీ అనే ఖనన వాటికలో సమాధుల మధ్య ప్రవక్త (స) కనిపించారు. హుటాహు టిన ఆయన దగ్గరికి వెళ్లింది. భార్యను చూసిన ప్రవక్త (స) 'అయిషా! నన్నే అనుమానిస్తు న్నావా? అల్లాహ్ మన్నింపు, కారుణ్యం కురిసే చేయి ఇది, అందుకే ఈ సమాధుల్లో శాశ్వ తంగా నిద్రిస్తున్న వారి మన్నింపు కోసం అల్లాహ్ ను వేడుకుంటున్నాను' అని తన సతీమణికి వివరణ ఇచ్చారు ముహమ్మద్ ప్రవక్త(స).

షాబాన్ నెల 15వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇస్లామీయ చరిత్రలో నిలిచిపోయింది. రంజాన్ నెలకు 15 రోజుల ముందు జరిగిన ఈ ఘట నను "షబే బరాత్'గా జరుపుకొంటారు. ఆ రోజు రాత్రంతా ముస్లింలు జాగారం చేస్తూ మసీదుల్లో నమాజులు ఆచరిస్తారు. తమ పూర్వీకుల సమాధులను సందర్శిస్తారు. వారి మగ్ఫిరత్ (మన్నింపు) కోసం దువా చేస్తారు. దువా అంటే వేడుకోలు షాబాన్ నెల తొలి పదిహేను రోజులు ప్రవక్త (స) ఉప వాసాలు పాటించి రమజాన్కు సంసిద్ధులయ్యే వారు. శుభాలు సమృద్ధిగా వర్షించే షాబాన్ నెలలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదు. రంజాన్ నెలను స్వాగ తించే విధంగా ఎవరికి వారు సన్నద్ధం కావాలి. వీలై నన్ని ఎక్కువ ప్రార్ధనలు చేసి దైవ సాన్నిధ్యాన్ని పొందాలి' అంటారు అబ్దుల్ ఖాదిర్ జిలాని రహ్మతుల్లా అలైహి.

సమాధులను సందర్శించడం వల్ల కను విప్పు కలుగుతుందని ఉలేమాలు షటే బరాత్ సందే శాన్ని వివరిస్తారు. ఖబరస్తాన్ (ఖనన వాటిక)లో ప్రవేశించేటప్పుడు అస్సలాము అలకుం యా ఆహలల్ 'ఖుబూర్' అని చెబుతూ లోనికి ప్రవేశించాలి. 'సమాదుల్లో నిద్రిస్తున్న మీపై శాంతిశుభాలు కురియుగాక అన్నది దాని అర్థం. 'కాసేపు ఖబరస్తాన్లో మౌనంగా కూర్చోండి. సమాధుల్లో ఉన్న మౌన సందేశాన్ని వినండి' అని మౌలానా జలాలుద్దీన్ రూమీ చెబుతారు. 'మనతుది ప్రయాణం సమాధి, కొన్ని మంచి పనులైనా చేసుకో. ఒకరింటికి వెళ్లినప్పుడు ఒట్టి చేతు లతో వెళ్లం కదా' అందుకే చివరి మజిలీకోసం ఏర్పాట్లు చేసుకోవాలని ఉలేమాలు చెబుతారు.



ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియోద్దీన్
అధ్యక్షులు మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్
కరీంనగర్

# ఏకాకి వలపోత!

ఒంటరి పక్షుల్లెక్క జంటై గట్టెక్కితే,
ఆరోజు సాయంత్రానికి,
నెత్తి మీద కట్టెలయి బయల్దేరద్దుము

మోరీలని సాపు చేసిన ఆ చేతులే,
పచ్చి కట్టె మోపులని కట్టిన ఆ చేతులే
ఈరోజు లేకుంటయినయ్!

కాళ్ళకి సెప్పులు లేని రోజులల్ల గూడా,
గట్టెక్కి దిగిన ఆ కాళ్ళే,
ఇయ్యాల తొక్కితే ఇరిగే ఎండు తొగరి కట్టె లయినయంటే,
తెలవకుంటనే నా కంట్ల నుంచి,
మా ఊరి మల్లన్నాగు పారినట్టయింది.

ఎన్ని జెప్పుకున్నా,
ఎంత ఏడ్సినా,
నా వలపోత ఆగునా?
నా సుశీల తిరిగొద్దునా?

అయిషిల ఎండకు ఎండొచ్చి,
ఇంట్ల దీపం పెట్టేది
అవ్వగారింటికి పురుదుకు పోతే,
నన్నిడిచిపోయినందుకు కంట నీరు పెట్టుకుంది

"నీ మొగునికేం చాతనైతదే మోరీలు తీసుడు తప్ప"
అని చిన్నక్క ఎక్కిరిస్తే,
నేనచ్చి సముదాయించిందాక బుక్కెడు బువ్వ నోట్ల పెట్టకపోయింది.

మా యవ్వ అర్థాంతరంగా పోయిందని,
పోని దుఃఖంల నేనుంటే,
మందారపువ్వసొంటి మొకంతోని,
నా గడపల అడుగుపెట్టి,
నా బతుకుని బంతిపువ్వసొంటి తోటలెక్క పెంచిన నువ్వు -
ఇయ్యాల లేవంటే,
మన బిడ్డ పురిట్లనే పొయ్యిందంటే,
బొందలు తవ్వి తవ్వి మా అయ్య,
ఆ బొందల్నే పడి సచ్చినట్టే,
తట్టుకోలేని నా గుండె -
నా మెడనే దూలంగజేసి
నా ఊపిరిని కాస్తా ఊదేసినట్టయింది!



-బాలాజీ పోతుల
8179283830

# స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ పూర్తి
- మండలంలో 15 ఎంపీటీసీలకు గాను 48924 మంది ఓటర్లు
- నేడు పార్టీ అధ్యక్షులతో సమావేశం



**న్యాల్‌కల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** అతి త్వరలోనే ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టడంతో స్థానిక అధికారుల బృందం అవసరమైన ఏర్పాట్లను సర్వం సిద్ధం చేస్తున్నాయి. గత వారం రోజులుగా పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ పాటికే ఎంపీటీసీల భారీగా ఓటరు జాబితాను విడుదల చేశారు. తాజాగా మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల నిర్వహణ అధికారులు, జహీరాబాద్ డివిజన్ డిఎల్పిఓ అమృత జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ ఇచ్చారు. ఈ 13న, ఉదయం 11 గంటలకు న్యాల్ కల్ మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా, తెదేపా, కమ్యూనిస్ట్, తదితర పార్టీలకు చెందిన అధ్యక్షులతో న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ రాజశేఖర్, ఎన్నికల నిర్వహణ అధికారులు స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించనున్నారు.

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో.. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అనంతరం సర్పంచ్ ఎన్నికలను కొనసాగించేందుకు ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికలను మూడు దశలుగా ఎన్నికలను నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారులు ఈ పాటికే ఎన్నికల నిర్వహణకు ముమ్మర కసరత్తు చేపట్టింది.

### 15 ఎంపీటీసీలకు గాను 48924 ఓటర్లు

న్యాల్‌కల్ మండలంలో 15 ఎంపీటీసీల వారీగా ఓటర్ల జాబితాను ఎంపీడీఓ రాజశేఖర్ ఈ పాటికే విడుదల చేశారు. 15 ఎంపీటీసీల్లో పురుషులు 24564, మహిళలు 24359 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మండలంలో 48924 గురు ఓటర్లు తాజాగా జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండల కేంద్రమైన న్యాల్ కల్ లో పురుషులు 1671, మహిళలు 1665, మొత్తం ఓటర్లు 3336 గురు ఓటర్లు ఉన్నారు.

### 15 ఎంపీటీసీల వారిగా ఓటర్ల జాబితా విడుదల

న్యాల్‌కల్‌లో 3336, అత్నూర్ 2381, డప్పూర్ 4095, చాల్కి 4738, చీకూర్తి 3666, మల్గి 3705, రేజింతల్ 2563, హదునూర్ 3381, గుంజేటి 3036, మామిడిగి 2288, హుస్సెల్లి 3221, మెటల్ కుంట 3022, కల్ బెమల్ 3049, మిర్జాపూర్ (బి) 2513, ముంగి 3930 గురు ఓటర్లు ఉన్నట్టు ఎన్నికలాధికారులు ప్రకటించారు.

## కీసర, చీర్యాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ



**కీసర, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** బుదవారం రోజున కీసర, చీర్యాల గ్రామాల్లో ఇందిరమ్మ హౌసింగ్ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. కీసరలో 44, చీర్యాలలో 27 లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన అనంతరం, డా. పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందనీ ,ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా గృహరహితుల ఆశయాన్ని నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటోందనీ, పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి చైర్మన్ నర్సింలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ కీసర మండల అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో తండాలకు మహర్దశ

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో షెడ్యూల్ తెగల తండాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊడుగుల కుంట తాండ నుంచి మంగనూర్ వరకు షెడ్యూల్ తెగల ఎస్ఎఫ్ నిధులు రూ.3.73 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతి ఆవాసా నికి బీటీ రోడ్డు వేసి రవాణా అవస్థలు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజక వర్గ పరిధిలోని ప్రతి ఆవాసానికి బీటీ రోడ్డు, అంతర్గతంగా సీసీ రోడ్లు వేయడంతో పాటు మౌళిక వసతుల కల్పన చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాట పడుతున్నామని అన్నారు. ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లోని ప్రజలకు అవసరమైన ప్రతి పనిని చేసేందుకు ప్రణాళిక రూపొందించుకొని ముందుకు పోతున్నామని అన్నారు. స్వంత జిల్లా నాగర్కర్నూల్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు సీఎం రేవంత్ రెడ్డి కేటాయిస్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయ్యే రోజుల్లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతి ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు అమృత్ రెడ్డి, తిరుపతయ్య, కాత్రావత్ చందులాల్, పాండు నాయక్, హరీశ్వర్ రెడ్డి, చంద్రగౌడ్, మాన్యనాయక్, రాంచందర్, మోహన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, లపీరు, నగేష్, కత్తె ఈశ్వర్, వాల్యానాయక్, గోవింద్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, పూల్యానాయక్, కృష్ణానాయక్, వెంకటస్వామి, సైదులు, లక్ష్మయ్య గౌడ్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# అనంతగిరి అడవిలో చిరుత..!!

- సిసి రోడ్డుపై విహారం మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసిన ప్రయాణికుడు
- అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు
- ఒంటరిగా ప్రజలు ఎవ్వరు అడవిలోకి వెళ్ళవద్దని హెచ్చరికలు



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** అదిగో పులి. ఇదిగో పులి.. కొన్నాళ్లుగా చక్కర్లు కొడుతున్న పుకార్లకు చిరుత పులి ప్రత్యక్షంతో తెరపడింది. ఇప్పటివరకు ప్రత్యక్షంగా ఎవరు చూడకపోయినా సోమవారం రాత్రి సిసి రోడ్డుపై చిరుత విహారాన్ని చిత్రీకరించిన ప్రయాణికుడు సోషల్ మీడియాలో పెట్టడంతో తెగ వైరల్ అయిపోతుంది. అట్ట కేకులకు అటవీ శాఖ రంగంలోకి దిగి సంచరిస్తున్న చిరుత కోసం వేట ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్తే కొన్నాళ్లుగా వికారాబాద్ అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్ తోపాటు పరిసరాల ప్రాంతాల్లో చిరుత పులులు సంచరిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తాగునీటి కోసం చెరువుకుంటలగట్లకు వచ్చి అక్కడక్కడ పశువులపై దాడి చేసి చంపే వేసిన సంఘటనలు జరిగాయి. పశువుల పై దాడి చేసింది చిరుతపులులా లేక ఇంకేవైనా అడవి జంతువుల అనే విషయంలో అటవీ శాఖ అధికారులు తేల్చే పనిలో పడ్డారు. చదువుకుంటల దగ్గర పాదముద్రికలను సేకరించిన అటవీశాఖ అధికారులు అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో చిరుతపులులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు పెద్దెముల్, బషీరాబాద్, యాలాల, వికారాబాద్ మండలాల అటవీ ప్రాంతంలో చిరుతపులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. రాత్రిపూట పొలాల దగ్గర ఉన్న పశువులను మేకలను చంపి తినడం తప్ప ప్రత్యక్షంగా చిరుత పులులను చూసిన దాఖలాలు లేవు. పరిసర గ్రామాలన్నీ తిరిగి కట్టకేకులకు వికారాబాద్ అనంతగిరి ఫారెస్ట్‌లో చిరుత పులి ప్రత్యక్షమైంది. సి సి రోడ్లపై చిరుత పులి విహారాన్ని ఒక ప్రయాణికుడు మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టాడు. దీంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సిసి రోడ్డు పరిసర ప్రాంతాల్లో చిరుత పులి కాలు ముద్రల కోసం అటవీశాఖ అధికారులు ప్రయత్నించారు. ఈ ప్రాంతమంతా రాయితో నిండి ఉండక కారణంగా చిరుత పులి ఇచ్చాడా కాలి ముద్రలను గుర్తించలేకపోయారు. అయినా ప్రజల అంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ కోరారు. కోటపల్లి ప్రాజెక్టుతోపాటు నీటి వనరులు ఉన్న ప్రాంతంలో తిరిగే ప్రజలు పర్యాటకులు జాగ్రత్త ఉండాలని కోరారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం

- కేసులో నిందితునికి శిక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం కేసులో నిందితునికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. కోహీర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్యాలపల్లి గ్రామానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాలిక ఇంట్లో ఎవ్వరూ లేని సమయం చూసి పక్కింటి వ్యక్తి నిందితుడు బేగరి ఆంజనేయులు 2 గంటల సమయంలో ఇంటికి వచ్చి తన కూతురు చేయి పట్టి లాగి అత్యాచార ప్రయత్నం చేశాడని, తన కూతురు గట్టిగా అరవడంతో పారిపోయాడని, ఎవరికైనా చెపితే ఫోటోలు సోషల్ మీడియా పెడతానని భయభ్రాంతులకు గురిచేశాడని తెలిపారు. తన కూతురిని శారీరకంగా అనుభవించాలనే దురుద్దేశ్యంతో అత్యాచార ప్రయత్నం చేశాడని, నిందితునిపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోహిర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా..కేసు నమోదు చేసిన అప్పటి యస్.హెచ్.ఒ చెల్లా రాజశేఖర్ ఇన్వెస్టిగేషన్ అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేయగా కేసు పూర్వపరాలను విన్న గౌరవ సెషన్స్ పోక్సో జడ్జి కె.జయంతి నిందితునికి, 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితుడు మర్పల్లి మండలంలోని బేగరి ఆంజనేయులు (19) సంవత్సరాలు కోట్ మర్పల్లికి చెందినవాడు. నిందితునికి శిక్షపడేలా ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి చెల్లా రాజశేఖర్, ప్రస్తుత ఎస్ఐ జి. సతీష్, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య, కోర్ట్ డ్యూటీ హెడ్.కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్, శంకర్, కోర్ట్ లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐలను ఎస్పీ అభినందించారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉచిత ఆరోగ్య ప్రచారం

- ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉచిత ఆరోగ్య ప్రచారం



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమోర్ ఆసుపత్రి సహకారంతో అశోకా వన్ మాల్ ఫిబ్రవరి 3 నుంచి 5వ తేదీ వరకు ఉచిత ఆరోగ్య ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ ఎండీ ఎన్.జైదీప్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సందర్శకులకు కాంప్లిమెంటరీ హెల్త్ చెకప్‌లను అందించడం ద్వారా ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించడం, నివారణ ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ చొరవ లక్ష్యం అన్నారు. ఆరోగ్య శిబిరంలో సా ధారణ వైద్యులు, నేత్రవైద్యులు, దంత నిపుణులతో సంప్రదింపులు, కంటి పరీక్షలు, రక్తపోటు, రక్త చక్కెర పరీక్షలతో సహా అనేక ఉచిత వైద్య సేవలను అందించినట్లు తెలిపారు. క్యాంపెయిన్‌లో వివిధ వయసుల వ్యక్తుల నుండి చురుకైన భాగ స్వామ్యాన్ని చూసింది, అందుబాటులో ఉన్న ఆరో గ్య సంరక్షణ, సాధారణ స్క్రీనింగ్‌ల కోసం పెరుగు తున్న అవసరాన్ని వివరించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఉచిత ఆరోగ్య ప్రచారం అవగాహన శక్తి, సమయానుకూల వైద్య జోక్యానికి గుర్తుగా పనిచేసిందన్నారు. వ్యక్తులు వారి ఆరోగ్యం పట్ల చురుకైన చర్యలు తీసుకునేలా స్ఫూర్తినిస్తుందన్నారు. అశోకా వన్ మాల్ అర్థవంతమైన కార్యక్ర మాల ద్వారా ఆరోగ్యకరమైన, మరింత సమాచారం కలిగిన కమ్యూనిటీని ప్రోత్సహించడానికి అంకి తం చేయబడిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రభావవంతమైన కార్యక్రమాలను నిర్వహించేం దుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు.

## డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను త్వరగా పూర్తి చేస్తాం

- స్వాతి రెసిడెన్సి వద్ద నిలిచిపోయిన ప్రాంతాన్ని పరిశీలించిన మధుయాష్కి గౌడ్



**హయత్‌నగర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులు మొత్తం నడకన నడుస్తున్న నేపథ్యంలో పలు కాలనీల సంక్షేమ సంఘాల ఆహ్వానం మేరకు మధుయాష్కీ గౌడ్ బుధవారం ట్రంక్ లైన్ పనులు నిలిచిపోయిన మన్సురాబాద్ డివిజన్ స్వాతీ రెసిడెన్సి ప్రాంతాన్ని సందర్శించారు. నిలిచిపోయిన డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జలమండలి అధికారులకు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సూచించారు. ట్రంక్ లైన్ కు అనుసంధాన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు.. వచ్చి తమ సమస్యలను వివరించారు. ట్రంక్ లైన్ పనులు నెలల తరబడిగా కొనసాగుతున్నాయని త్వరగా పూర్తయ్యాలా చూడాలని కోరారు. స్పందించిన మధుయాష్కీ.. పనుల ఆలస్యంపై అక్కడికి వచ్చిన డీజీఎం మాధవి ని ప్రశ్నించారు. తొందరగా పూర్తి చేయించాలని, ఏదైనా సమస్య ఉంటే చెప్పాలని, ఉన్నత అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులు తొందరగా పూర్తయ్యాలా చూస్తామన్నారు. వర్షాకాలంలోపు సమస్య పరిష్కారం అయ్యేలా పర్యవేక్షణ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్వాతి రెసిడెన్స్, పవనగిరి కాలనీ, బాలాజీ నగర్, బాలాజీ నగర్ ఫేస్-2 , శ్రీరామ్ నగర్, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్ -2, లక్ష్మీ భవాని కాలనీ తదితర కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, టిపిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, చెన్నగోని రవీందర్, శ్రీపాల్ రెడ్డి, కుట్ల నరసింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, సదాశివుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, నాయకులు సామ మహేశ్వర్ రెడ్డి, భీమిడి రామకృష్ణారెడ్డి, దాము మహేందర్ యాదవ్, కళ్లెం నరసింహారెడ్డి, సుధాకర్ గౌడ్, కృష్ణయ్య, ఓరుగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్‌బనేగా మాధాపురం సర్పంచ్..?

- రిజర్వేషన్ ఏమౌతుందో అని ఎదురుచూపులు
- సర్పంచ్ పదవి కోసం పోటాపోటీ




**ముదిగొండ, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** లోకల్బాడీ పదవులమీద ఆశలు పెంచుకున్న గ్రామస్థాయి నాయకులు పోటీకి సన్నద్ధం అవుతున్నారు. ఇంకా రిజర్వేషన్లు ఖరారు కాకపోయినా తాము బరిలో ఉంటున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. తాము అనుకున్న స్థానాలు మహిళలకు రిజర్వ్ అయితే తమ భార్యలను గానీ, కుటుంబ సభ్యులను గానీ పోటీ చేయించాలని భావిస్తున్న నేతలు ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒక పక్క పార్టీ ముఖ్యనేతల మద్దతు కోసం తిరుగుతూనే.. మరో వైపు సొంత బలాలను సమీకరించుకుంటున్నారు.

### గతంలో చేసిన అభివృద్ధి ఓట్లు రాలుస్తుందంటున్న మాజీ..

తమ పాలనలో ప్రజలు ఇబ్బంది పడకుండా చేయాల్సిన అభివృద్ధి చేసుకున్నామని, ఇంక కొంత చేయాల్సి వుంది అని మాజీ సర్పంచ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో రిజర్వేషన్ జనరల్ అయినా పోటీలో ఉంటానని గతంలో తను చేసిన అభివృద్ధి, మంచి పనులు తనను గెలిపిస్తాయని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామ ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే మిగిలిన అభివృద్ధి చేసి చూపిస్తానని సన్నిహితులతో చర్చిస్తున్నట్లు గ్రామంలో చర్చనడుస్తుంది.

### డబ్బు జల్లి గెలిచేద్దాం.. ఎంతయినా తగ్గేదేలే..

ఈసారి పంచాయతీఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు 'తిప్పలు' తప్పేలా లేవు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తామని, డ్రైనేజీలు కడ్తామని, డ్రింకింగ్వాటర్ ఇస్తామని, గతంలో ఓట్లు అడిగేవారు. జనం సైతం ఇలాంటి హామీలే కోరుకునేవారు. ఈసారి గ్రామంలో సీన్ మరోలా ఉంది. రోడ్లు, డ్రైనేజీల సంగతేమో గానీ ఓ కాండిడేట్ డబ్బులు పడేస్తే వారికే ఓట్లేస్తారని గ్రామస్తులు అభివృద్ధిని పట్టించుకోరని, ఎన్నికల సమయంలో ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తారో వారికే ప్రజలు పట్టం కడతారని ఓ కాండిడేట్ అంటున్నట్లు సమాచారం. సుమారు ఒక కోటి రూపాయలు వరకు ఖర్చు చేసేందుకు సిద్ధం అంటూ గ్రామం లో ప్రచారం జోరుగా సాగుతుంది.

### సానుభూతిని నమ్ముకున్న మరో అభ్యర్థి

మరో కాండిడేట్ మాత్రం గతం లో పోటీ చేసి ఒడిపోయి వున్నా ప్రజల్లో నాపై సింపతీ కొంత వరకు వర్కౌట్ అవుతుంది కొంత వరకు డబ్బులు పెడదాం అని అనుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో ఉన్న క్యాడర్‌ను పక్కన పెట్టి కొత్త క్యాడర్ ను తయారు చేసుకుంటున్నారు అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే రాష్టం లో తమ పార్టీ అధికారం లో ఉంది రానున్న నాలుగేళ్లు ఏది రావాలన్న నాతో నే సాధ్యం అని కొంత దీమగా కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఐతే పాత క్యాడర్ కలిసి వస్తుందా అనేది ఇక్కడ ప్రశ్నార్థకం. అందరూ కలిసి వస్తేనే విజయం సాధ్యం అవుతుంది.

అయితే మాధాపురంలో ప్రధాన పోటీ దారులు వీరేనా..? రిజర్వేషన్ ఖరారు ఐతే కొత్త అభ్యర్థులు బయటకు వస్తారా..? లేక పోటీ వీరిమధ్యనే ఉండనుందా? ఒక వేళ ప్రధాన పోటీ దారులు వీరే ఐతే గ్రామ ప్రజలు డబ్బుకుపట్టం కడతారా, సింపతీకి పడిపోతారా, లేక అభివృద్ధి కోరుకుంటారా అనేది తేలాలంటే ఎన్నికల వరకు ఆగాల్సిందే.

## అనుమతులు లేకున్నా నడిపిస్తున్న క్రషర్ మిషన్లు



- రెడీమిక్స్ ప్లాంట్లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**శంషాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కోత్వాల్ గూడా రెవెన్యూ పరిధిలో అనుమతులు లేకుండా నడుస్తున్న క్రషర్ మిషన్లను, రెడీమిక్స్ ప్లాంట్లను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆదేశాల మేరకు 21 ప్లాంట్లను రెవెన్యూ అధికారులు బుధవారం సీజ్ చేశారు. కోత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలోని క్రషర్ మిషన్లు, రెడీమిక్స్ ప్లాంట్లతో కోత్వాల్ గూడా ప్రజల కళ్ళల్లో ఫ్లాట్ కు సంబంధించిన డస్ట్ పౌడర్ తినే ఆహార పదార్థాలలో పడి తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రోడ్డు పై వెళ్లే వాహనదారుల కళ్ళల్లో డస్ట్ పోర్టల్ పడి ప్రమాదాలకు గురయ్యారు. స్థానిక ప్రజలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేయడంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిజింగ్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. సీజింగ్ ఆర్డర్‌తో రెవెన్యూ అధికారులు కోత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలోని 21 ప్లాంట్లలో 1) క్రషర్ మిషన్ ప్లాంట్ 20) రెడీమిక్స్ ప్లాంట్ లను రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కృష్ణ , సారిక తమ సిబ్బందితో కలిసి 21 క్రషర్ మిషన్ రెడీమిక్స్ ప్లాంట్‌ను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా వాణిజ్య ప్లాంట్లను ఏర్పాటు చేస్తే సీజ్ చేస్తామన్నారు.

# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు..?

- విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు
- కాంపాటి పృథ్వీ, ఎస్.అనిల్



**టేకులపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యారంగా నికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కాంపాటి పృథ్వీ, సాయి బోలా అనిల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులు సమావేశమై పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపు కుంటున్నదని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాలలో ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అరకొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిథిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యా లకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థు లకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్‌లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాల యాల నూతన ముసాయిదాను ప్రవేశపెట్టి వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులను వైస్ ఛాన్సర్ గా నియమించి విశ్వవిద్యాలయాలలో హిందుత్వ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కుట్రలో భాగంగానే నూతన ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించి చేతులు దులుపు కోవడం కాకుండా అడ్డుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 13 నుండి 15 వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని,విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్, రాష్ట్ర నాయకులు హరీష్, దీక్షిత, గుమ్మడి చైతన్య, భరత్, శాంత, శివ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల నడిగడ్డ బీసీల అడ్డ



**గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** గద్వాల కోటపై బీసీ జెండా ఎగరాలి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచర్ల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేడు జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన స్థానిక నాయకులు రవీందర్ గౌడ్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాచర్ల మాట్లాడుతూ కుల గణ ఆధారంగా బీసీ రిజర్వేషన్లను నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికపై బీసీ సమాజం ఆందోళన చెందుతుందన్నారు. బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికలు షెడ్యూల్ విడుదల చేయవద్దని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు అగ్రకుల నాయకులు కుట్రలు చేస్తుంటారని ఈ సంస్కృతి ఈ జిల్లాలో అధికంగా ఉందని వీటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీసీ కులాలు ఏకమై బిసి అభ్యర్థులను గెలిపించి గద్వాల కోటపై బీసీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్ అల్లంపూర్ నియోజకవర్గం అధ్యక్షులు తెలుగు నాగరాజు ఎర్రవల్లి మండల అధ్యక్షులు బోయ ఈదన్న వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ నాయకులు రాఘవేందర్ గౌడ్ దేవర శివ గంగాధర్ గౌడ్ వసంతా చారి చెలిమిల రామన్ గౌడ్ పాల్గొన్నారు

## చికిత్స కోసం వెళితే బంగారం పోయింది

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మల్కాజిగిరి జిల్లా ఏరియా హాస్పిటల్ లో ఓ మహిళ చికిత్స కోసం వెళితే బంగారం చోరీ జరిగిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. డిఐ శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం. వాణి నగర్ లో నివాసముంటున్న ఉష (35) ఈనెల 10న అనారోగ్యంతో బాధపడుతూ మల్కాజిగిరి జిల్లా హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. మంగళవారం అర్ధరాత్రి హాస్పిటల్లో నిద్రిస్తున్న ఉష మెడలో ఉన్న ఒక తులం బంగారం గొలుసు కనిపించలేదు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బైపాస్ బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి



**చారకొండ, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి 167లో భాగంగా మండల కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. మండల కేంద్రంలోని చెర్కుపల్లి చౌరస్తాలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి ఇళ్ల కట్టుకోని ఇక్కడే బ్రతుకుతున్న నిరు పేదలకు చెందిన 29 మంది ఇళ్లను బైపాస్ రోడ్డుకు అడ్డు వస్తున్నాయని అధికారులు ముందస్తుగా ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే తమ కళ్లముందు ఇళ్లను నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల కాళ్లు పట్టుకొని మా ఇళ్లు కూల్చోద్దని ప్రత్యామ్మాయం చూసుకొనేంత వరకు కొంత సమయం ఇవ్వాలని నిర్వసితులు గుండెలు బాదుకుంటు వేడుకున్న కనికరం లేకుండా అధికారులు దగ్గర ఉండి ఇళ్లను కూల్చి వేయడంతో నిర్వాసితుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిర్వాసితులకు ఇంటి జాగతో పాటు ఇళ్లు నిర్మించి, పరిహారం రూ.50 లక్షలు పెంచి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నందూరి చిట్టెమ్మ, అలివేల, విజయ, వెంకటమ్మ, లాలమ్మ, బాల్ నారి, లింగమయ్య, నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

- బాచుపల్లిలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఘటన
- విషయాన్ని దాచిపెట్టిన యాజమాన్యం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** బాచుపల్లిలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పూజిత బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. విద్యార్థిని ఉదయము మృతి చెందినప్పటికీ యాజమాన్యం విద్యార్థిని తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం అందించలేదు. డెడ్ బాడీని గోప్యంగా గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించిన అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మీ అమ్మాయి బాత్రూంలో జారిపడింది అని ఒకసారి, సూసైడ్ చేసుకుందని మరోసారి పొంతనలేని విధంగా యాజమాన్యం తమను తప్పుదారి పట్టిస్తున్నారని యాజమాన్యం వైఖరి పలు అనుమానాలకు తావిస్తున్నాయని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసుల దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# ఏకీకృత పెన్షన్ మాకొద్దు



**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఏకీకృత పెన్షన్ మాకువద్దని సిపిఎస్ యూనియన్ ఆర్థిక కార్యదర్శి మైలారం చంద్రం అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యూపీఎస్ విధానం వద్దుఅనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1, 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి, కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్, ఇందిరా రెడ్డి, భూపాల్ రెడ్డి, పవన్, రుక్మిణి, రజాక్, ప్రణిత, లక్ష్మి, శ్రీవాణి, పాల్గొన్నారు.

# ఆర్‌యూబీల నిర్మాణానికి నిధులివ్వండి

- సీఎంను కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్ దేవ్ పల్లి నుంచి దుర్గా నగర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం కు, ఆరాంఘర్ దగ్గర రెండు ఆర్ యుబిల నిర్మాణానికి గత ప్రభుత్వం రూ. 259 కోట్లతో ఈ రెండు పనులు మంజూరు చేసిందని కానీ నిధులు విడుదల చేయలేదని అలాగే మైలార్ దేవ్ పల్లి నుంచి దుర్గా నగర్ వరకు ప్రయాణించే వాహనదారులకు, ఇక్కడి ప్రజలకు తీవ్ర ట్రాఫిక్ తో ఇక్కట్లు పడుతున్నారని సమస్యపై త్వరితగతిన నిధుల విడుదల చేయగలరని ముఖ్యమంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలో నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

## తుంపర సేద్య పరికరాలతో మేలు




**తాండూరు, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** రైతులు తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయడానికి తుంపర సేద్య పరికరాలతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో 75శాతం సబ్సిడీతో 111 మంది రైతులకు మంజూరైన తుంపర సేద్య యూనిట్లను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాయితీలకు చోటే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయితీలు పునః ప్రారంభించామన్నారు. రైతులు తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయడానికి తుంపర సేద్య పరికరాలు ఉపమెగిస్తే లాభసాటిగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా..



**బోడుప్పల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు తన వంతుగా కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన ఎన్.ఎన్.కే దుర్గా అన్నారు. బుధవారం నాడు గాంధీ భవన్ లో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనాల లక్ష్మి ల చేతుల మీదుగా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమకపు పత్రం అందుకున్న దుర్గా మాట్లాడుతూ పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ముఖ్యంగా మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అర్థం అయ్యేలా వివరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు,స్టేజ్ 1,2 సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సింగారంలో బుధవారం మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి,ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ,నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, అదనపు కలెక్టర్ బెన్ షాలం, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే శ్రీరాంనగర్ ఎ-బ్లాక్ సమస్యల పరిష్కారం

- పీఏసీ చైర్మన్ హామీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధి శ్రీరాంనగర్ ఎ–బ్లాక్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి శాశ్వత మార్గాలను త్వరలోనే అన్వేషించి ఉపశమనం కల్పిస్తానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు శ్రీరాం నగర్ ఎ – బ్లాక్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి రాష్ట్ర పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ డివిజన్ పరిధి చైర్మన్ నివాసంలో బుధవారం ఎ–బ్లాక్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించినదుకు చైర్మన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు. శ్రీరాం నగర్ కాలనీలో ప్రధాన రహదారి నుండి కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు రోడ్డును పునరుద్ధరించాలని, కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సిసి రోడ్డు ను నూతనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి వ్యవస్థను మెరుగు పరచాల్సిన అవసరాన్ని వారు ఎత్తి చూపారు. వీధి దీపాల వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కాలనీ పరిధిలో మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టిని సారించాలని ఈ సందర్భంగా వారు పిఎసి చైర్మన్ కు వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే శ్రీరాం నగర్ కాలనీలో పర్యటిస్తానని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రి వరకు సిసి రోడ్డును ఏర్పాటు చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసాను వ్యక్తం చేశారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్లను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం జరిగేలా ప్రత్యేక చొరవ చూపిస్తానని ఆయన వారికి హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీరాం నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివకుమార్, విజయ్ కుమార్, వెంకట రమణ, రాజ్ కుమార్, నారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఓడగొట్టాలి

**కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి)**

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేంధర్ రెడ్డి తన విద్యా సంస్థలను కాపాడుకోవడానికే రాజకీయ రంగును పూసుకుని నాటకం ఆడుతున్నాడని తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నడూ కనబడని వ్యక్తి పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవికోసం ఇన్నాళ్ల నుండి ప్రజలను పీడించి, పేదల రక్తం తాగి కూడబెట్టిన డబ్బు సంచులతో రాజకీయ ముసుగులో ప్రవేశించి తాము అనేక సేవలు చేశామంటూ విషప్రచారంతో విద్యావంతులను పక్కదారి పట్టించేందుకు డబ్బు మూటలను విసురుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులు ఆర్థిక పరిస్థితులు సరిగా లేక, విద్యాసంస్థలలో ఫీజులను కట్టలేని పరిస్థితులలో కొంత మేరకు తగ్గించమని కాళ్ళ, ఎల్లా పడ్డాకుడా కనికరించని వారు వారి స్వార్థ రాజకీయాలకోసం ఉచిత విద్యను అందించామని, ఇక ముందు అందిస్తామని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఒకవేళ తాము అన్నట్టు నిజంగానే ఉచిత విద్యను అందించిన వారైతే ఎటువంటి ప్రచారం లేకుండా గెలవాలని, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ తిరగడం ఎందుకని ప్రశ్నించారు. సేవ చేయాలనే అలోచన ఉంటే కరోనా టైంలో ఈ బడా నాయకులు ఎక్కడ ఉన్నారని నిలదీసారు. యువతను, పట్టభద్రులను తప్పుదారి పట్టిస్తున్నప్పటికీ ఎవరు నమ్మే పరిస్థితి లేదనే విషయాన్ని గ్రహించి, కొంత మంది పాఠశాలలు, కళాశాలల యజమానులను ఏజెంట్లుగా మార్చి, డబ్బుల పంపిణీకి తెరలేపారని ఆరోపించారు. పట్టబద్రులంటే విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, ప్రశ్నించే నిరుద్యుగులు అలోచించి ఓటు వేస్తారని నీ స్వార్ధ రాజకీయాలు పట్టభద్రుల బొంద పెడతారని మండిపడ్డారు. డబ్బు రాజ కీయాలను బొందపెట్టి, సరైన పాలన అందించే దిశగా తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లాలో పనిచేస్తు ఒదని తెలిపారు. అందులో భాగంగా ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి విద్యా ఉద్యోగ జీవితాన్ని రాజీనామా చేసి శాసన మండలిలో రాష్ట ప్రజల పక్షాన ప్రశ్నిస్తా, నిరుద్యోగుల కు అండగా నిలబడుతానని రాజకీయాల్లోకి వచ్చిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ను గెలిపించే దిశగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**ప్రైవేట్ సంస్థలు నడిపించే వ్యక్తి ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తాడా..?**
**పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీసీ అభ్యర్థిని గెలిపించాలి**
**తీన్మార్ మల్లన్నటీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా**



# జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో సత్తా చాటిన మహబూబాబాద్ విద్యార్థి

**మహబూబాబాద్ బ్యూరో: ఫిబ్రవరి 12(జనం సాక్షి):**



జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉమ్మగాని మధు - కృష్ణవేణి ల పెద్ద కుమారుడు వశిష్ట్ గౌడ్ 98.14 శాతం తో అత్యున్నత ప్రతిభ కనపరిచాడు. జేఈఈ మెయిన్స్ లో మంచి ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. మొదటి సారి మానుకోట లో జేఈఈ ర్యాంకు సాధించిన వశిష్ట కు మార్గదర్శి బీఈడీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్ కుమార్, మహబూబాబాద్ జిల్లా ఐ జే యు అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, తోటి జర్నలిస్టులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అపార్ ఐడీల నమోదు, పి.ఎం.శ్రీ పనులు వేగవంతం

**గద్వాల నడిగడ్డ ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**



అపార్ ఐడీల నమోదు, పీ.యం. శ్రీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రధాన ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ హెచ్చరించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారులు, హెడ్మాస్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఎం.శ్రీ పనులను సంబంధించిన నిధులను నిబంధనల మేరకు ఖర్చు పెట్టాలని ఆదే విధంగా ఆఫర్ అపార్ నమోదులో రాష్టములోనే వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో ఆపార్ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడ మిక్ అకౌంట్ రిజిస్ట్రీ తీసుకువచ్చిందని, ఇది విద్యార్థులకు ఆధార్, పాన్ కార్డులాగా ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడనుందని, ప్రతి విద్యార్థికి పాఠశాలలు, కళాశాలలు ఈ కార్డును జారీ చేయాల్సి ఉందన్నారు. ఇందుకు గాను పాఠశాలల్లోని విద్యార్థులను మూడు విభాగాలుగా చేసుకోవాలని సూచించారు.

# ప్యారా నగర్ డంప్ యాడ్ రద్దుకు నిరసన

**జిన్నారం ఫిబ్రవరి 12(జనంసాక్షి )**



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలో నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గుమ్మడిదల మండలం డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలిపారు. మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి డంపింగ్ యార్డ్ సమస్య తీర్చకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కాదు ఢిల్లీ వరకైనా వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి

ఐలేష్, జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు అందూర్ నర్సింగ్ రావు, జిల్లా కిసాన్ మోచౌ ఉపాధ్యక్షులు శ్యామల అంజిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, పటాన్ చెరువు కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రాఘవరెడ్డి గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి, బుచ్చగారి రామ్ రెడ్డి, గుమ్మడిదల మండలం

మహిళా మోర్చా అధ్యక్షురాలు సార సృజనలక్ష్మి, పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్ అశోక్, నల్లవల్లి గ్రామ బూత్ అధ్యక్షులు శేఖర్,రాజశేఖర్ రెడ్డి, ముత్యాల గౌడ్ సత్యనారాయణ, యాదగిరి, మధు గౌడ్ అన్నారం గ్రామం మహిళ మోర్చా అధ్యక్షులు సుంకరి కవిత, అనురాధ, అనిత పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలివ్వాలె

**టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య డిమాండ్**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న పీజీటీ, టీజీటీ టీచర్లతో పాటు ఇతర సిబ్బందికి 010 పద్దు కింద వేతనాలు ఇవ్వాలని కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల టీచర్ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మోడల్ స్కూల్ టీచర్లు ఉన్నా.. ప్రతినెలా ఒకటో తారీఖున జీతాలు పొందలేకపోతున్నారని ఆయన వాపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఫస్ట్ ప్రెయార్టీ ఓటు వేసి గెలిపించాలని, మోడల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి పోరాడుతానని స్పష్టంచేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన రిలీజ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు చెప్తున్నట్టు ఒకటో తారీఖున వారికి మాత్రం వేతనాలు ఇవ్వడం లేదని, 15వ తేదీ వరకూ రావడం లేదన్నారు. మోడల్ స్కూళ్లు ఏర్పడి 12 ఏండ్లు అయిందని, ఇప్పటికీ 37 మంది టీచర్లు చనిపోయారని, వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి బెనిఫిట్స్ అందలేదని వాపోయారు. కారుణ్య నియామ కాలు కూడా మోడల్ స్కూళ్లలో కల్పించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్స్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, వారికి మెడికల్ రియంబర్స్ మెంట్ సౌక ర్యం కల్పించాలని కోరారు. నోషనల్ సర్వీస్ కల్పించాలని, ప్రమోషన్ల ప్రక్రియ నిర్వహించాలని సర్కారు ను డిమాండ్ చేశారు. ప్రభుత్వం మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరిం చకపోతే.. టీచర్లతో కలిసి ఆందోళనకు దిగుతానని హెచ్చరించారు.

# మహాదేవపురంలో రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించండి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (జనం సాక్షి)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురంలో రిజిస్ట్రేషన్ లను పునరుద్ధరించాలని కొలను హనుమంత రెడ్డి అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మహాదేవపురంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ఆపినట్లు అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకురావడంతో తాను విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో మహాదేవపురం అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి

**ఐటీ టవర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**వనపర్తి జిల్లా బ్యూరో ఫిబ్రవరి12(జనంసాక్షి)**

వనపర్తి నియోజకవర్గంలో ఐటీ టవర్ నిర్మాణానికి ప్రభుత్వం జీఓ విడుదల చేసిందని స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెల్లడించారు. 22 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ అనుమతులు జారీ చేసింద22 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ అనుమతులు జారీ చేసిందని తెలిపారు.ఐటీ టవర్ మంజూరీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు , ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా , జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు , ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి , నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐటి టవర్ నిర్మాణంతో ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులకు స్థానికంగానే ఉపాధి కల్పన జరుగుతోందని, దేశ విదేశాలకు వనపర్తి కీర్తి తెలియజేసేందుకు ఈ ఐటి టవర్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# బంగారు పతకం సాధించిన వర్షిత



**శామీర్ పేట ( జనంసాక్షి )**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల షామీర్ పేట సీనియర్ స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో బంగారు పతకం, బెస్ట్ బాక్సర్ అవార్డును కైవసం చేసుకున్నందుకు ఎస్.వర్షితను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్ ఘనంగా సన్మా నించారు. పీడీ హైమవతి మాట్లాడుతు.. మిగితా విద్యార్థులు కూడా ఆటల్లో రాణించాలని తెలియజే శారు. తమ తోటి విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.స్రవంతి , ఫీజి కల్ డైరెక్టర్ హైమవతి,హౌస్ మాస్టర్ అనుపమ, కల్చరల్ కోఆర్డినేటర్ జి. ధనవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో అందని వైద్యం

## తాండవిస్తున్న సమస్యలు

**పెద్ద కొడప్గల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**






పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ లో సమస్యలు తాండవిస్తున్నాయి. పేరుకే మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ కేంద్రం ఉన్న ప్రజలకు మాత్రం సరైన వైద్య సదుపాయాలు అందడం లేదు. మెడికల్ ఆఫీసర్ డిప్యూటేషన్ పై వెళ్లడంతో ప్రస్తుతం ఫార్మసిస్ట్ తో పాటు అటెండర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు సుమారు 30 మంది మండల వాసులు వివిధ సమస్యలతో ఆసుపత్రికి వస్తుంటారు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదిక్ మందులు అందుబాటులో లేకపోవడంతో ఇంగ్లీష్ మందులను వాడాల్సిన పరిస్థితి నెలకొంది. వారంలో కేవలం మూడు రోజులు మాత్రమే (సోమవారం, మంగళవారం, బుధవారం) వైద్య సదుపాయాలు అందుతున్నాయి. మిగతా మూడు రోజులు (గురువారం, శుక్రవారం, శనివారం) ఆసుపత్రి తాళంతో దర్శనమివ్వడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు నిరాశతో వెనుతిరుగుతున్నారు. అదేవిధంగా ఆసుపత్రికి వెళుతున్న మండల వాసులు ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలుతుందో తెలియక భయాందోళన చెందుతున్నారు. ఆసుపత్రి పైకప్పు నుంచి పెచ్చులు ఉడుతూ పడుతున్నాయి. ఆసుపత్రిలో ఫర్నిచర్స్ (కుర్చీలు, బెంచి, బీరువా) కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. అదేవిధంగా ఆసుపత్రి లో రోగులు త్రాగడానికి నీరు లేక, కూర్చోవడానికి కుర్చీలు లేక, ఇతర సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి కి విద్యుత్ సదుపాయం లేకపోవడంతో రాత్రి సమయాలలో కొందరు ఆసుపత్రి ఆవరణలో మద్యం సేవిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అన్ని రకాల వైద్య సదుపాయాలు, మందులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులకు సమస్యలు తెలిపాం.. : ఫార్మసిస్ట్ హరీష్**

వారంలో మొదటి మూడు రోజులు పెద్ద కొడప్గల్ ఆసుపత్రికి, మిగతా మూడు రోజులు చిల్లర్గి ఆసుపత్రిలో విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నొప్పులకు (బాడీ పెయిన్స్) సంబంధించిన మందులు మాత్రం అందుబాటులో లేవని, ఉన్నతాధికారులకు అనేకసార్లు మందుల కొరతతో పాటు ఇక్కడ నెలకొన్న సమస్యలపై సమాచారం అందజేసినట్లు తెలిపారు.

**సరిపడ మందులు రావడం లేదు : డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్**

పెద్ద కొడప్గల్ ఆయుర్వేదిక్ డిస్పెన్సర్ కి చాలా రోజుల నుంచి సరిపడు మందులు రావడం లేదని, ఇటీవల హెల్త్ మినిస్టర్ కు సమస్యను తెలిపినట్లు తెలిపారు. త్వరలోనే సరిపడు మందులను పంపడం జరుగుతుందని తెలిపారు.

# 111 జీవోలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు

**పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

**శంషాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**

శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై ఆ గ్రామ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కె. నారాయణరెడ్డి కి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటిని నిలుపుదల చేయకుండా కాసులకు కక్కుర్తి పడి నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన వాటిని బుట్ట దాఖలు చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ కు ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోలేదు. దీంతో గ్రామ మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం పాలన కొనసాగిన కాలం కన్నా అధికారుల పాలనలో సంవత్సర కాలంగా అక్రమ నిర్మాణాలు గ్రామ రెవెన్యూ పరిధిలో విచ్చలవిడిగా పెరిగాయని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల మంచినీటి చెరువులు, కాలువలు కలుషితం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అక్రమ నిర్మాణదారుల నుంచి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడుతూ గ్రామ అభివృద్ధికి పేరుతో గ్రామాన్ని ప్రజలను పంచాయతీ కార్యదర్శి తప్పుదోవ పట్టిస్తున్నారు. వారు అవినీతికి పాల్పడకపోతే 111 జీవో పరిధిలో ఉన్న చౌదర్ గూడ లో పదుల సంఖ్యలో భారీ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. అనుమతి లేని నిర్మాణాలు ఆపమంటే రాజకీయ నాయకుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారని తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**915 టన్నుల ఇసుక సీజ్**



**మల్కాజిగిరి,ఫిబ్రవరి12(జనంసాక్షి)**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలించే వారిపై ఉక్కు పాదం మోపుతామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. రాచ కొండ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అపార్టుమెంట్ల వంటి భారీ భవన నిర్మాణాలు, రోడ్ల నిర్మాణం మరియు వ్యక్తిగత గృహాల నిర్మాణం వంటి పలు నిర్మాణ సంబంధ అవసరాలకు ప్రధాన ముడి సరుకు అయిన ఇసుకను ప్రభుత్వం ఏర్పరిచిన నిబంధనలను పాటించకుండా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగవేస్తూ, అక్రమంగా తరలించి బ్లాక్ మార్కెట్లో సొమ్ము చేసుకుంటున్న నేరస్తులపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రజలకు చట్టబద్ధంగా అందాల్సిన ఇసుకను, ప్రభుత్వ అధికారుల కన్నుగప్పి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఫీజులను చెల్లించకుండా అడ్డదారిలో అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారి పైన పకడ్బందీ నిఘా పెట్టిన రాచకొండ పోలీసులు వారి మీద కేసులు నమోదు చేయడమే కాక ఇసుక తరలింపుకు ఉపయోగించిన ట్రాక్టర్ల వంటి పలు వాహనాలను సీజ్ చేయడం జరిగింది. మంగళవారం జరిగిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇప్పటి వరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ జోన్ పరిధిలో 5 కేసులు, మల్కాజిగిరి జోన్ పరిధిలో 10 కేసులు మరియు యాదాద్రి భువనగిరి జోన్ పరిధిలో 5 కేసులు, ఇలా అన్నీ కలిపి రాచకొండ పరిధిలో మొత్తం 20 కేసులు నమోదు చేసి, 17,36,000/- రూపాయల విలువైన 915 టన్నుల ఇసుకను అధికారులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, సరైన అనుమతులు లేకుండా విచ్చలవిడిగా తవ్వడం, అక్రమంగా తరలించడం వల్ల రాష్ట్రానికి పన్నుల పరంగా నష్టం జరగడమే కాకుండా పర్యావరణానికి కూడా హాని జరుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వానికి నిర్ణీత పన్నులను చెల్లించకుండా, నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలించే నేరస్తులపైన కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు, అక్రమంగా ఇసుకను తరలించేవారు ఇకనుండి అటువంటి పనులు మానుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణాలకు అవసరం ఉన్నవారు ప్రభుత్వాన్నిబంధనల ప్రకారం ఇసుకను కొనుగోలు చేయాలని తెలిపారు.

జనంసాక్షి www.janamsakshi.org | గురువారం 13 ఫిబ్రవరి 2025

# పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం నియమించిన స్టేజ్ 1, స్టేజ్ 2 అర్.ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నదే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వర్తించేందుకు 255 అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రిటర్నింగ్ అధికారులకు క్రియాశీలక పాత్ర ఉందని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన హ్యాండ్ బుక్‌లోని నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అవగాహన పెంచుకోవాలన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చట్టం, శాంతి భద్రతలు కాపాడేందుకు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు బ్యాలెట్ పేపర్లు,బ్యాలెట్ బాక్సులు, శిక్షణ కార్యక్రమాలు తదితర వాటిని అందించడం జరగుతుందని అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, సమయపాలన కోసం గోడ గడియారం ఏర్పాటు చేయడంతో పాటు, అభ్యర్థులు, ప్రతిపాదకుల స్థానికతను ఓటరు జాబితా ద్వారా ఖచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రామాణికంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించారు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డీపీఓ శ్యామ్ సుందర్,రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కల ఖానాపూర్‌లో దొంగతనం

- నగదు, వెండి ఆభరణాలు అపహరణ



**హత్నూర, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన ఇంట్లోకి చొరబడి నగదు,వెండి ఆభరణాలను దొంగిలించిన సంఘటన హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చెల్కల మల్లేశం ఈ నెల 10వ తేదిన ఉదయం తన భార్యతో కలిసి తమ బంధువుల ఊరైన కంది మండలం బ్యాతోల్ కు వెళ్ళారు.అదే రోజు రాత్రి అందాజా 9గంటలకు తమ కుమారుడు భాను ప్రసాద్ సైతం ఇంటికి తాళం వేసి తాను కూడా బ్యాతోల్ వెళ్ళాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన ఇంటికి చేరుకుని తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు.బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు,వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బుధవారం ఉదయం అటుగా వెళ్ళిన గ్రామస్తుడు ఆ ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి మల్లేశంకు సమాచారమిచ్చాడు.వారు వెంటనే గ్రామానికి చేరుకుని ఇంట్లోకి వెళ్లి చూడగా దొంగలు బీరువాను ధ్వంసం చేసి బట్టలు చిందరవందరగా పడేశారని వారు తెలిపారు.బీరువాలో భద్రపరిచిన కొంత నగదు,వెండి ఆభరణాలు చోరీకీ గురయ్యాయని బాధితుడు మల్లేశం తెలిపారు.ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

# జేఈఈలో బీసీ గురుకుల విద్యార్థుల హవా..

- 97.43 పర్సెంటెల్ సాధించిన ఎం. నవదీప్
- అర్హత సాధించిన 27మంది అబ్బాయిలు, 26మంది అమ్మాయిలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఐఐటి, ఎన్ఐటిలో ప్రవేశం కోసం 2024-25 సంవత్సరంలో నిర్వహించిన జెఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్ష లో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత సాధించారు. ఎం నవదీప్ 97.43 పర్సెంటెల్, ఎం. జాహ్నవి 92.08, స్వాతి, శ్రీకాంత్, ఆకాష్ 91, సాయి ప్రసన్న 90.46 పర్సెంటెల్ సాధించగా మొత్తం 53మంది విద్యార్థులు అర్హత సాధించారు. బీసీ గురుకుల పాఠశాలలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుఎంపిక చేసి కాలేజీ ఫర్ ఎక్సలెన్సీ (సీఓఈ)లో ప్రత్యేకంగా పోటీ పరీక్షల కోసం కోచింగ్ ఇస్తున్నారు. 2024-25 సంవత్సరంలో 27మంది అబ్బాయిలు, 26 మంది అమ్మాయిలు అర్హత సాధించారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెక్రెటరీ శ్రీధర్, కమిషనర్ బాల మాయ దేవి, మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్, జాయింట్ సెక్రెటరీ తిరుపతి అభినందించారు.

# ఉప్పల్‌లో ఫిబ్రవరి-14, 15న సెలబ్రిటీ క్రికెట్ లీగ్



**ఉప్పల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఉప్పల్లోని రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంలో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో 11వ సెలబ్రిటీ క్రికెటర్ లీగ్-2025 టి20 మ్యాచ్ జరగనుందని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. మ్యాచ్ నిర్వహణ, ఏర్పాట్లు, భద్రత అంశాల పై నేడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉప్పల్ స్టేడియంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో 'రెసోనెన్స్' విజయదుందుభి

- విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సత్కారం



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 'రెసోనెన్స్' విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో జూనియర్ కళాశాలల విద్యార్థులు 53 మంది 99 పర్సంటైల్ పైగా స్కోర్ సాధించి చరిత్ర సృష్టించారు. ఈ అపూర్వ విజయాన్ని పురస్కరించుకుని రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ పూర్ణచంద్ర రావు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మాధాపూర్ రెసోనెన్స్ జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసోనెన్స్ మరోసారి చరిత్ర సృష్టించిందన్నారు. అత్యుత్తమ ఫలితాలతో మ్నొదటి స్థానంలో నిలిచిందన్నారు. మా విద్యార్థుల కృషి, పట్టుదల, అంకితభావంతో దేశంలోని అత్యంత క్లిష్టమైన పోటీ పరీక్షలలో ఒకటైన జేఈఈ మెయిన్స్‌లో అసాధారణ విజయాన్ని సాధించారన్నారు. ఈ ఘనత విద్యార్థుల కృషితో అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత, మాపై విశ్వాసం ఉంచిన తల్లిదండ్రుల మద్దతుకు నిదర్శనం అన్నారు.

# ఫుట్‌పాత్ ఎంక్రోచ్‌మెంట్లకు పాల్పడితే సహించేది లేదు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఈ మధ్యకాలంలో రోడ్ల కి ఇరువైపులా ఉండే ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహించడం, గుడిసెలు వేసుకొని ఆవాసం ఏర్పాటు చేసుకోవడం పరిపాటిగా మారిందని, ఇది ఎట్టి పరిస్థితులలో ముఖ్యమా రకం కాదని మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు. మియాపూర్ మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాలలో విపరీతంగా ఫుట్ పాత్ ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు అందించిన ఫిర్యాదుల మేరకు బుధవారం మియాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ పర్యవేక్షణలో జిహెచ్ఎంసి సిబ్బంది మరోవైపు ట్రాఫిక్ సిబ్బంది సంయుక్తంగా మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి మియాపూర్ చౌరస్తా వరకు రోడ్డు ఫుడ్ పాత్ పై వెలసిన ఆక్రమణలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేసే పేవ్ మెంట్లు, ఫుట్ పాతులు ప్రయాణికుల సౌకర్యార్థం, పాదచారుల సౌకర్యార్థం మనుగడలో ఉంటాయని, అయితే కొందరు ఇష్టానుసారంగా వాటిని ఆక్రమించుకొని చిరు వ్యాపారాలు, గుడిసెలు వేసుకుని ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటుండడం జరుగుతుందన్నారు. తద్వారా ఫుట్పాత్‌లను వినియోగించుకొని రాకపోకలు సాగించే పాదచారులు రోడ్లపై నడవాల్సిన దుస్థితి నెలకొందని, తద్వారా మరిన్ని ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నందున ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని ఫుట్‌పాత్‌ల దురాక్రమనకు పాల్పడవద్దని హెచ్చరించారు. అలాంటి దురాక్రమణాలను తొలగించడంతోపాటు పోలీసుల విధులను అడ్డుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడేది లేదని ఆయన వివరించారు.

# ఉప్పల్ సర్కిల్‌లో 38,821 కార్డులు




**ఉప్పల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఉప్పల్ పరిధిలో మొత్తం సర్కిల్లో 51 రేషన్ కార్డు దుకాణాలు ఉండగా 38,821 రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో కొత్తగా రేషన్ కార్డుల కోసం 2621 దరఖాస్తులు వచ్చాయి. మరోవైపు ప్రభుత్వం తాజాగా నూతన రేషన్ కార్డులు కావాలనుకున్నవారు మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. దీంతో మరిన్ని దరఖాస్తులు పెరిగే అవకాశం ఉంది.

# మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడిగా జైపాల్ రెడ్డి నియామకం



**శామీర్‌పేట, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నన్ను నియమించినందుకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి భీమిడి జైపాల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం రోజు రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్ లో భీమిడి జైపాల్ రెడ్డి నివాసానికి విచ్చేసి నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నాకు పదవి రావడానికి సహకరించిన టిపిసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్ ,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ,మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రావు ,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి ,కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ,కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,టీపీసీసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ నాయకులకు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు జైపాల్ రెడ్డి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

# కీసర గుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం

- ముఖ్యతిథులుగా ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**కీసర, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** బుధవారం రోజున కీసర గుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. మొదటగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం ట్రస్ట్ బోర్డు మెంబర్‌ల ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, కీసర గుట్ట చైర్మన్ నారాయణ శర్మ , ఈఓ సుధాకర్ రెడ్డి, బి బ్లాకు అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, నియోజకవర్గం లోని అన్ని మండల, మున్సిపల్, డివిజన్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లి రేణుక ఎల్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



**బొంరాస్‌పేట, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** దుద్యాల మండల పరిధిలోని పోలేపల్లి రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలకు సంబంధించి పోస్టర్ ,కరపత్రంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో విడుదల చేశారు. ఈనెల 20 నుండి జరగనున్న బ్రహ్మోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్ జయరాములు, ఆలయ మేనేజర్ రాజేందర్ రెడ్డి ఆహ్వానించారు.

# ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- నూతన బస్టాండ్‌ను ప్రారంభించిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఆర్టీసీ సేవలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ళ పట్టణ కేంద్రంలో రూ.6 కోట్లనిధులతో నూతనంగా నిర్మించిన మోడ్రన్ బస్టాండ్ ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...40 సంవత్సరాల తర్వాత చేవెళ్ల పట్టణ కేంద్రంలో కొత్తగా ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మించుకోవడం జరిగిందన్నారు. నూతన బస్టాండ్ ను18 నెలల కాలంలో పూర్తి చేసుకున్నామని, బస్టాండ్ ను హెచ్ఎండిఏ రూ.6 కోట్ల నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. త్వరలో ఇందులో గ్రీనరీ ఎర్పాటు చెయ్యడం జరుగుతుందని, అంతే కాక పాత భవనాన్ని కూడా తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ప్రజలకు అందుబాటులో తీసుకు వస్థామన్నారు. నూతన బస్టేషన్ లో 10 ప్లాట్ ఫాం రోజు 130 బస్సులు వస్తాయి,కొడంగల్, తాండూరు వికారాబాద్, హైదరాబాద్, షాద్నగర్ ప్రజలు ఉచిత బస్సు మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రంగా రెడ్డి జిల్లా లో ఎక్కడ లేని విధంగా నూతన మోడరన్ బస్టాండ్ నిర్మించారని తెలియజేసారు. చేవెళ్ల ప్రాంతం నుండి కూరగాయలు, పూలు పండించే రైతులు ఉన్నారు, కాబట్టి అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కలించాలని కోరారు. చేవెళ్ల, శంకర్పల్లి మండల కేంద్రాల వరకు ఆర్టీసీ సిబ్బంది సిటీ సబర్బన్ బస్సు పాస్ సేవలను విస్తరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ రంగారెడ్డి జిల్లా ఆర్ఎం శ్రీలత, ఆర్టీసీ డి రాజశేఖర్ మాట్లాడుతూ...నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సేవలు మహాలక్ష్మి పథకం వలన లాభాల్లోకి వచ్చిందన్నారు. చేవెళ్ల బస్టాండ్ ప్రతిరోజు ఆయా డిపోల నుంచి 130 బస్సులు 470 ట్రిప్పులు నిత్యం రాకపోకలు జరుగుతుందన్నారు. 2.5 ఎకరాలు ఆర్టీసీ బస్సు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లో పెంటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, డైరెక్టర్ లు పాండు, లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, జనార్ధన్, యాదగిరి, రాములు, రవీందర్, ప్రభాకర్, వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ, హెచ్ఎండిఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పారావు, ఆయా డిపోల మేనేజర్ అధికారులు సిబ్బంది వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపిటిసి లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అశాస్త్రీయంగా కులగణన సర్వే

- రీసర్వేకు అంగీకరించడాన్ని స్వాగితిస్తున్నాం
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** కులగణన సర్వే అశాస్త్రీయంగా జరిగిందని, తప్పులతడకగా ఉందని తమ పార్టీ లెక్కలతో సహా నిరూపించడంతో రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి రీసర్వేకు అంగీకరించడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్వాగితించారు.ఈసారైనా ఎన్యూమరేట్స్ ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని, వాటన్నింటిని క్రోడీకరించి సరైన లెక్కలు వెల్లడించాలని ఒక ప్రకటనలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓబీసీలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్స్ కల్పించడంతో పాటు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నదని.. రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఈమేరకు మహానేత కేసీఆర్ గారు అసెంబ్లీలో తీర్మానం చేయించడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.బీఆర్ఎస్ చేసిన తీర్మానానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకెళ్లి చట్టసభల్లో 33%, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 రిజర్వేషన్స్ బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఎంపీ వద్దిరాజు కోరారు.అలాగే,ఓబీసీల సమగ్రాభివృద్ధికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేయాలని సలహానిచ్చారు. మంత్రిమండలిలో ఖాళీగా ఉన్న ఆరు స్థానాలలో నాలుగింటిని బీసీలకిచ్చి ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు.

# వేతనాల పెంపుపై ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్.. కీలక ప్రకటన చేసినట్లుగా తెలుస్తోంది. ఎప్పటినుంచో ఉద్యోగులకు వేతనాల పెంపు వాయిదా వేస్తూ వస్తున్న ఈ కంపెనీ ఇప్పుడు ఫిబ్రవరి నెలాఖర్లోగా ఇంక్రిమెంట్ లెటర్స్ అందించనున్నట్లు తెలిసింది. దీని గురించి ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు వెల్లడించినట్లు పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి.

ఐటీ ఉద్యోగులకు గత కొంత కాలంగా గడ్డు పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఆయా ఐటీ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వస్తుండటం ఒక కారణం కాగా.. ఖర్చుల్ని తగ్గించుకోవడంలో భాగంగా ఆయా కంపెనీలు ఉద్యోగుల్ని తొలగిస్తూ కూడా వస్తున్నాయి. ఆర్థిక మందగమనం నేపథ్యంలో.. ఈ రంగానికి డిమాండ్ తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రముఖ టెక్ కంపెనీలు పెద్ద మొత్తంలో ఉద్యోగుల్ని తొలగించడం.. ఆ తర్వాత ఇదే ఎఫెక్ట్ దేశీయ ఐటీ కంపెనీలపైనా పడటం తెలిసిందే. దీంతో.. ఇక్కడ కూడా ఉద్యోగులకు వేతనాలు పెంచకపోవడం.. ఇతర ప్రోత్సాహకాలు తగ్గించడం.. కొత్తగా ఉద్యోగుల్ని నియమించుకోకపోవడం వంటివి జరిగాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రముఖ ఐటీ కంపెనీలు కీలక ప్రకటనలు చేశాయి. చాలా వరకు వేతనాల పెంపును ప్రకటించాయి. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో మంచి ఫలితాల్ని నమోదు చేయడం ఇందుకు ఒక కారణం. ఇన్ఫోసిస్ కూడా ఫలితాల సందర్భంగా.. దీనిపై ప్రకటన చేయగా.. ఇప్పుడు ఎప్పుడు వేతనాల పెంపు అమల్లోకి వస్తుందో తెలియజేసినట్లు సమాచారం.

ఫిబ్రవరి నెల ఆఖర్లోనే ఇన్ఫోసిస్.. తమ ఉద్యోగులకు వేతనాల పెంపునకు సంబంధించి ఇంక్రిమెంట్ లెటర్స్ అందించనుందంట. అయితే.. సగటున ఉద్యోగులకు 5 నుంచి 8 శాతం వరకు వేతనాల పెంపు ఉంటుందని.. ఇన్ఫోసిస్ వేతనాల పెంపు వ్యవహారం గురించి తెలిసిన కొందరు వ్యక్తులు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వేతనాల పెంపు ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడిప్పుడే ఐటీకి మళ్లీ డిమాండ్ పెరుగుతుండటం సహా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తమ బడ్జెట్ అంచనాలు పెరుగుతాయని టెక్ కంపెనీలు అంచనా వేస్తున్నాయి. మన ఐటీ కంపెనీలకు ఆదాయం ఎక్కువగా నార్త్ అమెరికా నుంచే వస్తుందన్న సంగతి తెలిసిందే. మరోవైపు బ్యాచ్‌ల వారీగా ఇన్ఫోసిస్.. ప్రమోషన్ లెటర్స్ ఇప్పటికే ఇస్తోందని సమాచారం. డిసెంబర్ నెలలోనే తొలి బ్యాచ్‌కు ఇచ్చిందని.. ఇప్పుడు ఫిబ్రవరిలో రెండో దశ ప్రమోషనల్ లెటర్స్ ఇస్తుందని తెలుస్తోంది.

# ఉద్యోగులకు దిగ్గజ టెక్ కంపెనీ షాక్..

దిగ్గజ టెక్ సంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ మరోసారి షాకింగ్ నిర్ణయం తీసుకుంది. భారీగా ఉద్యోగుల తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి ఏకంగా 4 వేల మందికి పింక్ స్లిప్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 10నే ఉద్యోగులకు మెమోలు అందించనుందని పలు మీడియా నివేదికుల చెబుతున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ తమ ఉద్యోగులకు షాకిచ్చింది. మరోసారి భారీగా తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం మేర తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. అంటే దాదాపు 4000 మందిపై ప్రభావం పడనుందని అంతర్జాతీయ మీడియాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి 10వ తేదీనే లేఆఫ్స్‌కి సంబంధించిన మెమోలు ఉద్యోగులు అందించనున్నారని సమాచారం. ఇందుకు సంబంధించిన ఓ మెమో లీకైనట్లు బిజినెస్ ఇన్‌సైడర్ న్యూస్ సంస్థ ఓ కథనం ప్రచురించింది. కంపనీలో పని తీరు సరిగా లేని ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మెటా వర్గాలు తెలిపినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది మెటో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం భారీగా పెట్టుబడి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కి తెరతీసినట్లు టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నిర్ణయంతో కంపెనీలోని 5 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఈ విషయంపై గత నెలలో సిబ్బందితో మాట్లాడిన కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్లారిటీ ఇచ్చారు.



సరైన పని తీరు లేని వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా అంతర్జాతీయంగా మొత్తం 12 దేశాల్లో ఈ లేఆఫ్స్ ఉంటాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే, ఉద్యోగాలు కోల్పోయిన వారికి సంస్థ నుంచి అందాల్సిన ఆర్థిక, వృత్తి పరమైన సహాయం అందుతుందని మార్క్ జుకర్‌బర్గ్ తెలిపారు. ఈసారి 3000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని తొలుత వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆ సంఖ్య 4 వేలకు చేరినట్లు తెలుస్తోంది. భారీగా లేఆఫ్స్ చేపట్టడం టెక్ ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళనలు పెంచుతోంది.

కోవిడ్-19 మహమ్మారి విజృంభణ తర్వాత టెక్, ఐటీ ఇండస్ట్రీలో భారీగా లేఆఫ్స్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది నుంచి కాస్త కోలుకున్నప్పటికీ ఉద్యోగుల్లో మాత్రం ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే దిగ్గజ టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, సేల్స్ ఫోర్స్ వంటి ఇతర సంస్థలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. దీంతో మరోసారి టెక్ ఉద్యోగుల భవిష్యత్తు అయోమయంలో పడిపోయిందని చెప్పవచ్చు. చాలా సంస్థలు ఉద్యోగుల పనితీరుపై ఫోకస్ పెట్టాయి. సరిగా లేని ఉద్యోగులను ఇళ్లకు పంపించేస్తున్నాయి.

# మ్యూచువల్ ఫండ్ కీలక నిర్ణయం..




దేశీయ దిగ్గజ అసెట్ మెనేజ్మెంట్ కంపెనీల్లో ఒకటైన టాటా మ్యూచువల్ ఫండ్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఏఎంసీకి చెందిన రెండు పాపులర్ ఈక్విటీ ఫండ్ పథకాలను విలీనం చేస్తేందుకు ఆమోదం తెలిపింది. టాటా క్వాంట్ ఫండ్ టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ స్కీమ్స్ విలీనం కానున్నాయి. క్వాంట్ ఫండ్‌ను ట్రాన్స్‌ఫర్ స్కీమ్‌గా వ్యవహరిస్తారు. ఇక ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌ను సర్వైవింగ్ స్కీమ్‌గా వ్యవహరిస్తారు. అంటే ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌గా అందుబాటులో ఉండనుందని అర్థమవుతోంది. ఈ రెండు ఫండ్స్ విలీనం చేసేందుకు రికార్డ్ తేదీని మార్చి 21, 2025గా టాటా మ్యూచువల్ ఫండ్స్ నిర్ణయించింది. ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసుల ద్వారా సమాచారం అందించింది.

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (మ్యూచువల్ ఫండ్స్) రెగ్యులేషన్స్ 1996లోని రెగ్యులేషన్ 18ప్రకారం ఈ విలీనం ఉండనుందని టాటా మ్యూచువల్ ఫండ్ తెలిపింది. 30 రోజుల్లోగా ఈ విలీనం అమలులోకి రానుంది. మెర్జర్ స్కీమ్ కి చెందిన యూనిట్ హోల్డర్లకు ఎలాంటి ఎగ్జిట్ లోడ్ ఉండదు. అంటే టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లు ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లోకి మారతారని, ఈ మార్పు సమయంలో ఎలాంటి ఛార్జీలు ఉండవని నోటీసులో పేర్కొంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 13, 2025 నుంచి టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది.

విలీనం అయ్యే స్కీమ్ టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లకు రాతపూర్వక సమాచారాన్ని అందిస్తున్నట్లు టాటా మ్యూచువల్ ఫండ్ తెలిపింది. కొత్త స్కీమ్ టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ ఎన్ని యూనిట్లు వస్తాయి, పన్ను సమస్యలు ఏముంటాయి, ఆర్థిక సమాచారం వంటి వివరాలు అందిస్తున్నట్లు పేర్కొంది. రికార్డ్ తేదీ మార్చి 21 నుంచి టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లు టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ యూనిట్ హోల్డర్లుగా మారనున్నారు.

మరోవైపు.. ప్రస్తుత నియంత్రణ అవసరాల పరంగా టాటా క్వాంట్ ఫండ్లలోని యూనిట్ హోల్డర్లు విలీనానికి అనుకూలంగా లేకుంటే ఎటువంటి నిష్క్రమణ లోడ్ లేకుండా ప్రస్తుత నికర ఆస్తి విలువ వద్ద యూనిట్లు విక్రయించేందుకు ఒక ఆప్షన్ ఇస్తారు. విలీనానికి అంగీకరించని యూనిట్ హోల్డర్లు ఫిబ్రవరి 19, 2025 నుంచి మార్చి 20, 2025 వరకు ఎగ్జిట్ ఆఫర్ ఉంటుంది. మార్చి 20, 2025 నాటికి ఎలాంటి రిడంప్షన్ లేదా స్విచ్ రిక్వెస్ట్ రాకుంటే ఆటోమేటిక్‌గా టాటా క్వాంట్ ఫండ్ యూనిట్లు టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌గా మారతాయి.

# 7 రోజుల్లో 40 శాతం జంప్!

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం సెషన్లో ఆరంభంలో భారీగా పడిపోగా.. ఆఖర్లో తేరుకున్నాయి. అయినప్పటికీ నష్టాల్లోనే ముగిశాయి. గత 5 సెషన్లు మాత్రం స్టాక్ మార్కెట్లు కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. మార్కెట్లు భారీగా పడిపోయినప్పటికీ ఒక స్టాక్ మాత్రం 7 సెషన్లుగా అప్పర్ సర్క్యూట్ కొడుతూనే ఉంది. దీని గురించి చూద్దాం.

స్టాక్ మార్కెట్లు గత కొద్ది రోజులుగా తీవ్ర ఒడుదొడుకుల్లో లోనవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు.. మార్కెట్లో అనిశ్చితికి కారణమవుతోంది.

ట్రంప్ వరుసగా దిగుమతి సుంకాలు విధిస్తుండగా.. భారత స్టాక్ మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపిస్తోంది. ఇవాళ్టితో (బుధవారం) మినహాయిస్తే గత 5 సెషన్లలో చూసినట్లయితే సెన్సెక్స్ ఏకంగా 2 వేల పాయింట్లకుపైగా పడిపోయింది. నిఫ్టీ కూడా భారీగానే పతనమైంది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ. 17 లక్షల కోట్లకుపైగా తగ్గింది. అయితే బుధవారం సెషన్లో మాత్రం కాస్త ఊరట దక్కింది.

ఫిబ్రవరి 12న కూడా ఆరంభంలో స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లకుపైగా పడిపోగా.. ఇంట్రాడేలో తేరుకుంది.




మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో లాభాల్లోకి వచ్చిన సూచీలు ఆఖర్లో మాత్రం స్వల్ప నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ చివరకు 120 పాయింట్లకుపైగా పడిపోయి 761,71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 26 పాయింట్లు తగ్గి 23,045 వద్ద స్థిరపడింది.

అయితే గత కొన్ని రోజులుగా మార్కెట్లు ఇలా నష్టపోతున్నప్పటికీ.. ఒక స్టాక్ గురించి మనం ప్రధానంగా మాట్లాడుకోవాలి. మార్కెట్ లాభనష్టాలతో సంబంధం లేకుండా ఇది వరుసగా అప్పర్ సర్క్యూట్స్ కొడుతూనే ఉండటం విశేషం. అదే శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ లిమిటెడ్. బుధవారం సెషన్లో ఈ స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టి రూ. 522.10 వద్ద స్థిరపడింది. ఈ క్రమంలోనే వరుసగా వారం రోజులుగా ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్లోనే ఉండటం విశేషం.

చివరగా ఫిబ్రవరి 3న ఈ స్టాక్ ధర రూ. 371.15 వద్ద ఉండగా.. ఫిబ్రవరి 4, 5, 6, 7, 10, 11, 12 ఇలా వరుసగా ఏడో సెషన్లో కూడా 5 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది. దీంతో ఇన్వెస్టర్లు పండగ చేసుకున్నారని చెప్పొచ్చు. ఇక కంపెనీ మార్కెట్ విలువ రూ. 1.32 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ఠ విలువ రూ. 2219.95 కాగా.. కనిష్ఠ ధర రూ. 41.25 గా ఉంది.

గత 5 రోజుల్లో 21 శాతానికిపైగా పెరిగింది. నెలలో మాత్రం 40 శాతానికిపైగా నష్టాల్ని అందించింది. ఏడాది వ్యవధిలో చూస్తే 1100 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఐదేళ్లలో చూస్తే 38 వేల శాతానికిపైగా పెరగడం మరో విశేషం.

అయితే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మర్చిపోవద్దు. అప్పుడు మాత్రమే ఎక్కువగా రిస్క్ లేకుండా రిటర్న్స్ అందుకోవచ్చు.

# అమెరికన్లలో తీవ్ర భయాందోళనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో ఎలాన్ మస్క్ చాలా కీలక వ్యక్తిగా మారారు. ఇప్పటికే ఆయనకు డోజ్ బాధ్యతలు అప్పగించిన ట్రంప్.. తాజాగా మరిన్ని అధికారాలను కట్టబెట్టారు. దీంతో ఎలాన్ మస్క్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని అమెరికన్లలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా ప్రభుత్వ ఉద్యోగాల్లో కోతలు విధించి.. అనవసర ఖర్చును నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో భాగంగా ట్రంప్, మస్క్ అనేక సంచలన నిర్ణయాలకు తెరతీస్తున్నారు.

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. తన 2.0 పాలనలో సంచలన నిర్ణయాలు ఉంటాయని మొదటి నుంచీ చెబుతూనే ఉన్నారు. వృథా ఖర్చులు తగ్గించి.. ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నియామకాలు, తొలగింపులు చూసుకునేందుకు.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ-డోజ్‌ను ట్రంప్ ఏర్పాటు చేశారు. ఈ డోజ్ బాధ్యతలను ప్రపంచ అపర కుబేరుడు.. టెస్లా, స్పేస్ ఎక్స్, ట్విటర్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చర్యలు చేపట్టిన డోజ్.. అధికంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. మరోవైపు.. తాజాగా ఎలాన్ మస్క్‌కు మరిన్ని అధికారులు ట్రంప్ కట్టబెట్టడంతో అమెరికాలో భారీగా ఉద్యోగాల కోతలు ఉంటాయని అమెరికన్ల భయపడిపోతున్నారు.

తాజాగా ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్‌కు మరిన్ని అధికారాలు కల్పించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. అయితే ట్రంప్ సంతకం చేసే సమయంలో ఓవల్ ఆఫీస్‌లో ఎలాన్ మస్క్ తన నాలుగేళ్ల కుమారుడు %శ్ద ా-శఱఱ% తో కలిసి ఉండడం గమనార్హం. ఈ నిర్ణయంతో అమెరికాలో భారీగా ప్రభుత్వ ఉద్యోగాల కోతలు ఉండనున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇక నుంచి అమెరికా ఫెడరల్ ఏజెన్సీలు.. డోజ్‌ను సంప్రదించిన తర్వాతే ఉద్యోగులను నియమించుకోవడం, తొలగించడం చేయాలని తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ట్రంప్ వెల్లడించారు. ప్రతీ ఫెడరల్ ఏజెన్సీ తక్కువ ఉద్యోగులతో పనిచేయాలని.. అవసరమైన మేరకు మాత్రమే కొత్త ఉద్యోగులను తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డోజ్ పనితీరును డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు గుప్పించారు. ఇక డోజ్ తీసుకుంటున్న నిర్ణయాలపై దావాలు నమోదు అవుతున్నా.. వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని మస్క్‌కు సూచించారు. అమెరికా ప్రభుత్వంలో భారీ సంస్కరణలు తీసుకువచ్చేందుకే రిపబ్లికన్ పార్టీని అమెరికన్లు



ఓటు వేసి గెలిపించారని ఎలాన్ మస్క్ తెలిపారు. అందుకే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నామని.. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని పేర్కొన్నారు. పారదర్శకంగా పనిచేసేందుకు డోజ్ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుందని వివరించారు. వృథా ఖర్చులు, అనవసర ఉద్యోగులను తగ్గించకపోతే అమెరికా దివాలా తీస్తుందని ఎలాన్ మస్క్ వెల్లడించారు.

# 7 వేలకు పైగా కోళ్లను చంపిన మహారాష్ట్ర సర్కారు!

రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్రను బర్డ్ ఫ్లూ కుదిపేస్తోంది. ఇప్పటికే బర్డ్ ఫ్లూ కారణంగా అనేక కోళ్లు, పక్షులు, జంతువులు మృత్యువాత పడగా.. తాజాగా మహారాష్ట్ర సర్కారే కోళ్లను చంపేస్తోంది. అలాగే బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే గుడ్లను సైతం నాశనం చేస్తోంది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్కారు చెబుతుండగా.. ప్రజలంతా తీవ్రంగా భయపడిపోతున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీ నుంచి బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతమైన 7 ప్రాంతాలను గుర్తించింది. ఈక్రమంలోనే అక్కడ ఉన్న 7,200 కోళ్లను చంపేసింది. అలాగే 2 వేల 230 గుడ్లను నాశనం చేసింది. చంద్రపూర్ జిల్లాలోని మంగ్లీ గ్రామంలో తాజాగా బర్డ్ ఫ్లూ వ్యాప్తిని చెందింది. ఈక్రమంలోనే అక్కడి నుంచి 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఇప్పటికే 2,065 కోళ్లు చనిపోయాయి.

అయితే విషయం గుర్తించిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రభావిత ప్రాంతం నుంచి 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న అన్ని కోళ్లు, గుడ్లు, పశుగ్రాసాన్ని నాశనం చేయాలని నిర్ణయించింది. ఈక్రమంలోనే చంద్రాపూర్ జిల్లాలో 1,165 గుడ్లతో పాటు 50 కిలోల దాణాను నాశనం చేయించింది. అలాగే కోళ్ల పెంపకం దారులకు నష్ట పరిహారంగా రూ.2,91,963 అందించారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు మహారాష్ట్రలోని లాతూర్, నాందేడ్, నాగ్‌పూర్, థానే, రాయ్‌గఢ్, చంద్రాపూర్ జిల్లాల నుంచి ఇప్పటి వరకు మొత్తంగా 7 బర్డ్ ఫ్లూ ప్రభావిత కేంద్రాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా లాతూర్ జిల్లాలోని ఉద్గిర్ తాలూకాలో 71 కాకులు చనిపోయాయి. ఈక్రమంలోనే వీటికి పరీక్షలు చేయగా.. బర్డ్ ఫ్లూ కారణంగానే ఇవి ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. కేవలం కాకులు, కోళ్లలోనే కాకుండా పులులు, చిరుతలు, రాబందుల్లోనూ బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయినట్లు వివరించారు. అలాగే నాగ్‌పూర్‌లోని గోరేవాడ రెస్క్యూ సెంటర్‌లో ఉంచిన 3 పులులు, ఒక చిరుత పులి సహా 693 జంతువులు, పక్షులు బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోయిట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందులో మూడు తెల్లటి వీపు గల రాబందులు కూడా ఉన్నట్లు చెప్పారు. పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ.. వ్యవస్థీకృత పౌల్ట్రీ సంస్థల నుంచి ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా నివేదించబడలేదని తెలిపారు. కోళ్ల ఫాంల యజమానులు బయో భద్రతా చర్యలు చేపట్టారని.. ముఖ్యంగా కోళ్లు వలస పక్షులతో సంబంధంలోకి రాకుండా చూసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వీటి వల్లే బర్డ్ ఫ్లూ వ్యాప్తిని నివారించవచ్చని స్పష్టం చేశారు.

# ప్రపంచంలోనే అవినీతి దేశంగా దక్షిణ సూడాన్

ప్రపంచంలోనే అత్యంత అవినీతి కలిగిన దేశంగా ఈ ఏడాది దక్షిణ సూడాన్ చెత్త రికార్డు సృష్టించింది. ఇక అవినీతి అతి తక్కువ ఉన్న దేశంగా డెన్మార్క్ తొలి స్థానంలో నిలిచింది. ఈ అవినీతి దేశాల జాబితాలో భారత్ 96వ స్థానంతో సరిపెట్టుకుంది. అది గత ఏడాదితో పోల్చితే 3 స్థానాలు పడిపోయింది. మొత్తం ప్రపంచంలోనే 180 దేశాలతో జాబితా రూపొందించింది. అయితే గత 3 ఏళ్లుగా వరుసగా భారత్ స్థానం పడిపోతుండటం గమనార్హం.

2024 ఏడాదికి సంబంధించి ప్రపంచంలోనే అత్యంత అవినీతి ఉన్న దేశాల జాబితా తాజాగా విడుదలైంది. గతేడాదికి సంబంధించి కరప్షన్ పెర్సెప్షన్స్ ఇండెక్స్‌ను ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అనే సంస్థ విడుదల చేసింది. మొత్తం 180 దేశాలకు సంబంధించిన అవినీతి సూచీని విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ స్థానం మరోసారి పడిపోయింది. 2023 ఏడాదిలో 93వ స్థానంలో ఉన్న భారత్.. 2024కు వచ్చే సరికి మూడు స్థానాలు పడిపోయి.. 96వ స్థానంలో నిలిచింది. ప్రతీ సంవత్సరం నిపుణులు, వ్యాపారవేత్తల దృష్టిలో ఆయా దేశాల్లో అవినీతి ఎలా ఉంది అనే అంచనాలతో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. టాప్-5లో డెన్మార్క్, ఫిన్లాండ్,



సింగపూర్, న్యూజిలాండ్, లక్సంబర్గ్ నిలిచాయి.

ఆయా దేశాల్లో ఉండే అవినీతిని బట్టి ఈ సూచీలో 0 నుంచి 100 వరకు స్కోర్‌ను కేటాయించారు. సున్నా స్కోర్ ఉంటే అత్యంత అవినీతి దేశంగా.. 100 స్కోర్ సాధిస్తే అసలు అవినీతి లేని దేశంగా పరిగణిస్తారు. ఈ లిస్ట్‌లో మొట్టమొదటి స్థానంలో డెన్మార్క్ నిలిచింది. 100 స్కోరుకు గానూ డెన్మార్క్ 90 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. డెన్మార్క్ తర్వాత 88 పాయింట్లతో ఫిన్లాండ్ రెండో స్థానంలో ఉంది. మరోవైపు.. 84 పాయింట్లతో సింగపూర్ మూడో స్థానంలో.. 83 పాయింట్లతో న్యూజిలాండ్ నాలుగో స్థానంలో.. 81 పాయింట్లతో లక్సంబర్గ్ ఐదో స్థానంలో నిలిచాయి.

ఇక అవినీతి దేశాల జాబితాలో భారత్ 96వ స్థానంలో ఉన్నట్లు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. 100 పాయింట్లకు గానూ భారత్ కేవలం 38 స్కోరు సాధించినట్లు పేర్కొంది. అయితే అంతకుముందు ఏడాది 2023లో 39 పాయింట్లతో భారత్ 93వ స్థానంలో ఉండగా.. 2024 ఏడాదిలో మాత్రం మూడు స్థానాలు పడిపోయి 96వ స్థానంలో నిలిచింది. అంతకుముందు 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో భారత్ నిలిచింది. ఇక ఈ జాబితాలో చైనా 76వ స్థానంలో ఉంది. భారత్‌కు పొరుగున ఉన్న దేశాలైన పాకిస్తాన్ 27 పాయింట్లతో 135వ ర్యాంకులో ఉంది. 32 పాయింట్లతో శ్రీలంక 121వ ర్యాంకు.. బంగ్లాదేశ్ 149వ ర్యాంకులో ఉన్నాయి. తాలిబన్‌లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ కేవలం 17 పాయింట్లతో 165వ స్థానంలో ఉంది. ఇక ఈ అవినీతి దేశాల జాబితాలో అత్యంత అవినీతిమయమైన దేశంగా దక్షిణ సుడాన్ నిలిచింది. కేవలం 8 పాయింట్లతో ఈ లిస్ట్‌లో అట్టడుగున 180వ స్థానంలో నిలిచింది. కింది నుంచి రెండో స్థానంలో 9 పాయింట్లతో 179వ స్థానం.. 10 పాయింట్లతో వెనుజులా 178వ స్థానం.. 12 పాయింట్లతో సిరియా 177వ స్థానం.. లిబియా 13, ఈక్వటోరియల్ గునియా 13, నికరాగ్వా 15తో అత్యంత అవినీతిమయమైన దేశాలుగా నిలిచాయి.

# ఉచితాలతో ప్రజలను సోమరులుగా మారుస్తున్నారు..

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత వాగ్దానాలపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ హామీలను తప్పుపట్టిన సుప్రీంకోర్టు... ఉచిత ప్రకటనలు సరికాదని హితవు పలికింది. ఆ విధానాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. ఇది ప్రజలను సోమరులుగా మారుస్తుందని వ్యాఖ్యానించింది. ఉచిత రేషన్, డబ్బు అందడం వల్ల ఎవరూ పనిచేయడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇలాంటివి మానుకోవడం ఉత్తమమని అభిప్రాయపడింది. గతంలోనూ సుప్రీంకోర్టు ఇలాంటి వ్యాఖ్యలు చేసింది.

ఉచితాలపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించిన ఉచితాలను తప్పుబట్టింది. ఉచితంగా రేషన్, నగదు అందుతుండటంతో ప్రజలు పనిచేయడానికి ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించింది. ఉచితాలతో పని చేయకుండా ఆహారం, డబ్బు సంపాదిస్తున్నారని పేర్కొంది. ఎన్నికల్లో ఉచిత పథకాలను ప్రకటించే విధానం మంచిది కాదని అభిప్రాయపడింది. ఉచిత పథకాలతో లబ్దిదారులను పరాన్నజీవులుగా మారుస్తున్నామని జస్టిస్ బిఆర్ గవాయ్ మండిపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలన్న పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు స్పందించింది. ఈ అంశంపై విచారణను ఆరు వారాల పాటు వాయిదా వేసింది.

జనవరిలోనూ సుప్రీంకోర్టు ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. ఎన్నికలు రాగానే లాడ్లీ బెహెన్‌తో పాటు పలు పథకాలను ప్రకటించి.. సొమ్ములను పంచిపెడతారని మండిపడింది. ఢిల్లీలో ఇప్పుడు ఓ పార్టీ రూ.2,500 ఇస్తామంటే.. ఇంకో పార్టీ తాము దీనికి రెట్టింపు ఇస్తామని హామీ ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉచితాలకు డబ్బులు ఉంటాయని, కోర్టుల్లో పనిచేసే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి మాత్రం ఉండవని తూర్పారబట్టింది. గతంలో సీనియర్ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో ఉచితాలు అంటే ఏమిటి? అని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. దీనిని తాము అడ్డుకోలేమని తేల్చిచెప్పింది. అంతేకాదు, సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ, తాగునీరు వంటివి సౌకర్యాలు ఉచితాలుగా పరిగణించవచ్చా? ప్రజల హక్కా..? అని ప్రశ్నించింది

అయితే, ఉచితాలపై అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. 2013లో సుబ్రమణ్యం బాలాజీ కేసులో మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేసింది. 'అర్హులైన వ్యక్తులకు కలర్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటి రూపంలో పెద్ద మొత్తంలో పంపిణీ చేయడం అనేది నేరుగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించింది.. ఇందులో జోక్యం చేసుకోలేము' అని కోర్టు స్పష్టం చేసింది. కాగా, ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ పోటాపోటీగా ఉచితాలను ప్రకటించాయి. దీనిని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత తాయిలాలు.. నగదు ఆధారిత పథకాలపై అత్యవసర విచారణ చేపట్టాలని కోరారు. దీనిని పరిశీలించిన హైకోర్టు. అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది

# స్వదేశీ భావజాలంతో దేశం ఆర్థికంగా మనుగడ

**స్వదేశీ మేళాతో ఉత్పత్తులు, వ్యాపారులకు, కళాకారులకు గుర్తింపు.**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :**



స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళాతో స్థానిక కళాకారులు , ఉత్పత్తులు , వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడం అభినందనీయమని, స్వదేశీ భావజాలం కలిగి ఉండి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా, కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తుందని స్వాలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి జగదీష్ జి, రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ తెలంగాణ పూర్వ సంఘ్ చాలాక్ బుర్లా దక్షిణామూర్తి అన్నారు. బుధవారం స్వదేశీ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ... ముఖ్యంగా స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధి తో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సహకారం చేసే అద్భుత తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడంలో సహాయపడుతుందని, ప్రజలు స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానంగా స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా తో పాటుగా ఉద్యోగం, వ్యాపారం లల్లో రాణించాలని, ఉద్యోగం ఇచ్చే స్థాయి కి ఎదగాలని ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరిండిన్డెంట్ సుంకర శ్రీనివాస్ , ఐ వి వై స్కూల్ చైర్మన్ పసువుల మహేష్ సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై పై సూచనలు చేసి, విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దికోవడానికి పలు ఉదాహరణలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు ముక్క హరీష్ బాబు, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుప్పి మాంసం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**గంభీరావుపేట ఫిబ్రవరి 12 (జనం సాక్షి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ అడ్డగుట్ట శివారులో దుప్పి మాంసం స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి వి. శ్రీహరి ప్రసాద్ వెల్లడించిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన గంట కొమురయ్య ముస్తఫా నగర్ గ్రామ అడ్డగుట్ట శివారు ప్రాంతంలో తెల్లవారుజామున అటవీ ప్రాంతంలో పంట పొలాల వద్ద కుక్కలతో వేటాడి చంపి దాని మాంసాన్ని విక్రయించేందుకు ప్లాస్టిక్ కవర్లలో సిద్ధం చేసి అమ్ముతుండగా విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని కొమురయ్యను అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నామని జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలిపారు.

# సదరం క్యాంపు సర్టిఫికెట్ ఇప్పించండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనం సాక్షి)**



సదరం క్యాంపు సర్టిఫికెట్ ఇప్పించండని కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రానికి చెందిన నరేందర్ భుదవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమిరే నరేందర్ మాట్లాడుతూ సదరం క్యాంపు కు సంవత్సరం నుండి తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, ఆవేదన వ్యక్తం చేశారు.,కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నిర్వహించే సదరం క్యాంపుకు గత సంవత్సరం నుండి పది సార్లు రావడం జరిగిందని,, నేను నడవలేని పరిస్థితిలో ఉన్నానని, సదరరం క్యాంపుకు వచ్చినప్పుడల్లా ఆటో ద్వారా రావడం జరుగుతుందని, ,ఆటో ద్వారా వచ్చినప్పుడల్ల 1000 రూపాయలు ఖర్చుపెట్టుకుని రావడం జరుగుతుందని,, స్లాట్ బుక్ చేసుకుని వస్తే కూడా ఓటిపి రావడంలేదని, లేదంటే సర్వర్ రావడం లేదని, అనుకుంటూ పంపిస్తున్నారని సదరం క్యాంపుకు ఎన్నిసార్లు వచ్చిన నాకు మాత్రం న్యాయం జరగడం లేదని, సదరం క్యాంప్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని కొమీరె నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నాకు సదరం సర్టిఫికెట్ ఇప్పించగలరని బిబిపేట గ్రామానికి చెందిన కొమిరే నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నా పరిస్థితి గోరంగా ఉంది, నా తండ్రి మరణించాడని, అమ్మనే దగ్గరుండి చూసుకుంటుందని, సదరం క్యాంపుకు రావాలంటే నరకం కనిపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే న్యాయం చేయాలని కోరారు.

# టిఈఈ 1104 యూనియన్ నాయకుల కార్మికుల నిరసన

## తప్పుల తడకగా సీనియారిటీ జాబితాను సరిదిద్దాలి

**ఆర్మూర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి):**

ఆర్మూర్ విద్యుత్ డిఈ కార్యాలయం ఎదుట తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ కార్మికు లు, ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేందర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన డిచ్ పల్లి విద్యుత్ డివిజన్ లో ఉద్యోగులు, కార్మికులను బైపర్గేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను బైపర్గేషన్ చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్నా రు. ఆర్మూర్ డివిజన్ కార్మికుల సీనియార్టీ జాబితా తప్పులతడకగా ఉన్నందున సరి చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసినట్లు వివరించారు. విద్యుత్ కార్మికులు ప్లే కార్డులు పట్టుకొని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఎస్ ఏ ఓ, స్పెషల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కార్మికుల వద్దకు వచ్చి మాట్లాడు తూ నెల రోజులలో సీనియార్టీ జాబితా లో జరిగిన తప్పుల ను సరిచేసి బైపర్ గేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కమిటీ చైర్మన్ హామీ మేరకు తాత్కాలి కంగా ఆందోళన కార్యక్రమాలను విరమిస్తు న్నట్లు నరేందర్ నాయక్ తెలిపారు. ఈ నిరసనలో 1104 యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడు?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనం సాక్షి)**




తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడనివిద్యా రంగాన్ని గాలికి కాంగ్రెస్ ప్రభుత్వం వదిలేసిందని పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ అన్నారు.విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారం గాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని పిడియస్ యూ రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వారు మాట్లాడుతూ.. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే, మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అరకొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిథిలావస్థలో బిల్డింగులు, అద్దె భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబ డాలంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 13 నుండి 15 వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సతీష్, శ్రీకాంత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి..

**జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్**

**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)**



: త్వరలో నిర్వహించ బోయే గ్రామ పంచాయతీ ఎన్నికల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొదటి దశ లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం, పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం మరియు రెండవ దశలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అనంతరం ఉపసర్పంచ్ రాష్ట్ర ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి ట్రైనర్స్ తెలియజేసిన అంశాలను సంపూర్ణ అవగాహన చేసుకుని నామినేషన్ల స్వీకరణ సందర్భంలో మరియు నామినేషన్ల పరిశీలన సందర్భంలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన సందర్భంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక తదితర విషయాలను ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా నిర్వహించారని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ మరియు సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, మల్లంపల్లి ఎంపీడీఓ రహీముద్దీన్, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు శిరుప సతీష్ కుమార్, ఎండి హమీద్, డి సూర్యనారాయణ, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎం శ్రీకాంత్, ఎల్ రమేష్, ఎం మధు, టి రాజేష్, ఏ రవీందర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :**



విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారు చేసిన వివిధ కళాకృతులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలపై కేంద్ర బృందం ఆరా

**మల్దకల్ ఫిబ్రవరి12 (జనంసాక్షి)**

మండల పరిధిలోని శేషంపల్లి గ్రామానికి కేంద్ర అధికారుల బృందం మినిస్టర్ ఆఫ్ హెూమ్ అఫైర్స్,నుండి వివిధ శాఖల సెక్షన్ అధికారులు సందర్శించారు.దీపక్ వర్మ,అమిత్ వర్మ,మహేష్ లాల్,మయాంక్ రంజాన్ పాల్, బృందం సభ్యులకు బుధవారం గ్రామపంచాయతీ శేషంపల్లి మాజీ సర్పంచ్,మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.బృందం సభ్యులు గ్రామంలో రెండు రోజుల పర్యటన ఉంటుందని తెలియజేశారు.రెండు పథకాల పైన ఆరా తీశారు. మొదటి పథకం స్వచ్ఛభారత్ మిషన్,రెండవ పథకం చేయుత పెన్షన్లు.గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్స్,వ్యక్తిగత,సోక్ పిట్స్ తనిఖీ చేశారు.పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పెన్షన్ కు సంబంధించి సమాచారం తెలుసుకోవడం జరిగింది,పెన్షన్లు సరైన సమయానికి వస్తున్నాయా లేదా,ఏమైనా ఇబ్బంది ఉందా, పెన్షన్ ఊర్లో ఎవరు పంచుతున్నారు,ఇట్టి డబ్బులను మీరు ఎందుకు ఉపయోగిస్తున్నారుని అడగడం జరిగింది. లబ్ధిదారులు కొందరు తమ వ్యక్తిగత అవసరాల కోసం, ఇంకొందరు ఆరోగ్యం బాలేనందున ఆసుపత్రి ఖర్చులకోసం ఉపయోగిస్తున్నామని తెలిపారు.బృందం వెంటమాజీ సర్పంచ్,ప్రతాప్,మండల పంచాయతీ అధికారి రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్,పాల్గొన్నారు.

# వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందించాలి



సి.జీ.ఎం. వి. ప్రభాకర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

వేసవి లో వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని సి జి ఎం.వి.ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.రానున్నది వేసవి కాలం కావటంతో స్థానిక టి.జీఎస్. పి.డి.సి. ఎల్.నారాయణపేట జిల్లా పర్యవేక్షణ అధికారి వి.ప్రభాకర్ నేతృత్వంలో స్థానిక ఎస్.ఈ కార్యాలయంలో బుధవారం జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావే శంలో వేసవిలో పెరిగే విద్యు త్ డిమాండ్ కు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సి.జీ.ఎం. ప్రభాకర్ సూచించారు. ముందస్తు ప్రణాళిక లో భాగంగా వేసవిలో పెరిగే విద్యుత్ వాడకం తట్టుకునే విధంగా అదనంగా స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి పవర్ ట్రాన్స్ ఫర్మర్స్ కోసం రూ.4 కోట్లు,11 కే.వి. లైన్ నిర్మాణం కోసం రూ. 80 లక్షలు ,33 కే.వి. లైన్ ఏర్పాటు కోసం 30 లక్షలు , నూతన డి.టి.ఆర్. ఏర్పాటు కు రూ. 4.5 లక్షలు ప్రణాళికలు రూపొందించారు.ఈ సమావేశంలో ప్రత్యేక చోరవ తీసుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేసేలా వనరులు సమకూర్చుకోవాలని సి.జీ.ఎం. ప్రభాకర్ సూచించారు. 33/11 కె.వి. ఉప విద్యుత్ కేంద్రాల పనితీరును పర్యవేక్షించటం, నియంత్రికల ఓవర్ లోడ్ లేకుండా నూతన నియంత్రికలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.అలాగే 11 కే.వి. విద్యుత్ తీగల ఆధిక లోడ్ లేకుండా మరియు విద్యుత్ నియంత్రికలు అవసరమైన చోట మార్చుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వేసవిలో వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని అధికారులకు వి.ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి ఎమ్.ఎన్.పి. డి.ఈ. శ్రీనివాస్, డిఈటి. జీతేందర్, ఆపరేషన్ డి.ఈ. నర్సింహా రావు, ఏడిఇ, ఏఈ , విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# జాతర మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**రుద్రంగి ఫిబ్రవరి 12 (జనం సాక్షి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ గండి వెంకటేశ్వర స్వామి వారి జాతర మహెూత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.స్వామివారి సన్నిధానంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రే ప్రభలత మనోహర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 12 (జనం సాక్షి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ అన్నారు. భూపాలపల్లి జిల్లాలో రభీ సీజన్లో వరి 85,675 ఎకరాల్లోను, మొక్కజొన్న 16,843 ఎకరాల్లోను ఇతర ఉద్యాన పంటలతో కలిపి 22,670 ఎకరాలు సాగు అయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తెలిపారు. ఈ సాగు విస్తీర్ణం జిల్లా మొత్తం 1,25,118 ఎకరాలుగా ఉందని. ఈ విస్తీర్ణానికి అవసరమైన యూరియా 18,800 టన్నులుగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. అయితే ఇప్పటికే మన జిల్లాలో రైతాంగం నవంబర్ మొదటివారం నుంచి ఇప్పటివరకు 10,513 టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మన జిల్లాలో యూరియా నిల్వలు నేటి 2570 టన్నులు నిల్వ ఉందని తెలిపారు. ఇంకా మన జిల్లాకు 5,717 టన్నులు అవసరం ఉందని, ఫిబ్రవరి మార్చి నెలలో రైతాంగానికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మన జిల్లాకు మార్క్ఫెడ్ ద్వారా 2 వేల టన్నులు యూరియా కమిషనర్ కేటాయింపు చేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి యూరియా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాగే డీలర్లు వద్ద కూడా యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మన జిల్లాలో దాదాపుగా అన్ని ఎరువుల దుకాణా లలో. నానో యూరియా అందుబాటులో ఉందని, ఇది యూరియా కంటే కూడా ఉత్తమంగా పనిచేస్తుందని అని శాస్త్రవేత్తలు నిర్ధారణ చేశారని తెలిపారు. కాబట్టి రైతాంగం అందుబాటులో ఉన్న నానో యూరియాను కూడా సమర్థవం తంగా వాడుకొని తమ పంటల దిగుబడిని సాదించాలని ఆయన సూచించారు.

# కులగణన దేశానికే ఆదర్శం

**ప్రతిపక్షాలకు మాట్లాడే నైతిక హక్కు లేదు**

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

**కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి**

**పరకాల, ఫిబ్రవరి 12 (జనం సాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి ఆదర్శమని, బి ఆర్ ఎస్, బిజెపి నాయకులకు కులగణన పై మాట్లాడే నైతిక అర్హత లేదని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుదవారం పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులోని మహాదేవ్ ఫంక్షన్ హాల్ లో పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన పూర్తి చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్నీ ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలనీ,అలాగే కులగణనపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేదల గుండె చప్పుడే కాంగ్రెస్ పార్టీ అని, పేదలను అన్ని విధాలుగా ఆదుకునే పార్టీయే హస్తం పార్టీ అని అన్నారు. ఇనగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఏకసభ్య కమిషన్ ఎస్సీ ల్లోని 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 1:9:5 నిష్పత్తిలో రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు.

# కూల్చివేతలన్నిటినీ హైడ్రాకు ముడిపెట్టవద్దు

**మూసీ కూల్చివేతలతో హైడ్రాకు సంబంధం లేదు**

**హైదరాబాద్, ఫిబ్రవరి12 (జనంసాక్షి):** కూల్చివేతలు ఎక్కడ జరిగినా వాటిని హైడ్రాకు ముడి పెట్టవద్దని మీడియాకు హైడ్రా విజ్ఞప్తి చేసింది. బుధవారం మూసీ కూల్చివేతలు హైడ్రా జరపలేదని స్పష్టం చేసింది. అసలు మూసీ తో హైడ్రాకు సంబంధం లేదని పేర్కొంది. గతంలో పలుమార్లు ఈ విషయాన్ని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హైడ్రా కోరింది. కూల్చివేతలు ఎవరు చేసారు అనేది నిర్ధారించుకోకుండా కొంత మంది కావాలనే.. ప్రతి కూల్చివేతను హైడ్రా కి ఆపాదించి దుష్ప్రచారం చేయడాన్ని హైడ్రా తీవ్రంగా ఖండిస్తోంది. కావాలని దుష్ప్రచారం చేసేవారిపై హైడ్రా చట్ట పరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ విషయంలో మీడియా మిత్రుల సహకారాన్ని హైడ్రా కోరుతోంది.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏవీ?

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనదని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అన్నారు. ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ కమిటీ సమావేశం జూబ్లీహిల్స్ లోని గురుబ్రహ్మ కాలనీ లో జరిగింది. వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం ఆ తరువాత ,ఆ హామీల అమలును మర్చిపోవడం నీచ స్వార్థ రాజకీయాలకు తార్కాణమని వారు అన్నారు.ఇటీవల కేంద్ర సహా మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్లగానే ఉన్నాయని,ఉద్యోగకల్పనా రంగం ఉద్యోగాలులేని రంగంగా మారిందని వాపోయారు. మోదీ ప్రభుత్వ తొలి పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు.మోదీ ప్రభుత్వకాలంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక మంత్రి నానాతంటాలు పడ్డారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం పాటుపడుతున్న వామపక్ష రాజకీయ పార్టీలకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్,కళ్యాణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి)**



రాబోయే వేసవికాలంలో తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు పట్టణంలోని హరిపిరాల రోడ్డులో ఉన్న మంచినీటి బావి, తొర్రూరు పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావులను సందర్శించి తాగునీటి వనరుల స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీ ప్రాంత ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురికాకూడదనే లక్ష్యంతో ముందుగా చర్యలు తీసుకుంటున్నామని నీటి వనరుల సంరక్షణ మెరుగైన నిర్వహణ సరైన సరాపర కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని నీటి సరాఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని,వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా, నీటి నిల్వ తగ్గకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్,ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, కిషన్ యాదవ్, మహమ్మద్ జలీల్, అలువాల సోమయ్య, ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, చీదిరాల రవి, ప్రవీణ్ నాయక్, రమేష్ నాయక్, అల్లం చిన్న కొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణించాలి

**జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్ రావు**



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 12( జనం సాక్షి )**

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్ రావు అన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అటవి శాఖ రాజంపేట కార్యాలయం లో బుధవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ ఆడపిల్లలు భవిష్యత్తులో అన్ని తెలంగాణలో రాణించాలని అన్నారు.ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి,బ్రతికనివ్వాలి అన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీడీపీవో చంద్రకళ,జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి,అడవి శాఖ అధికారులు విమల ,విశాల,తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీహెచ్‌లో రేడియాలజిస్ట్ లేక శిశువుల మృతి

**ఆసుపత్రి ఎదుట ఐద్వా దీక్ష**

**వనపర్తి,ఫిబ్రవరి12 (జనంసాక్షి):**



వనపర్తి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్)లో రేడియాలజిస్టు లేనందున గర్భిణీలకు సకాలంలో స్కానింగులు జరగడం లేదని, దాంతో గర్భస్థ శిశువులు మృతి చెందుతున్నారని సీపీఎం టౌన్ కార్యదర్శిఆవేదన వ్యక్తం చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఆధ్వర్యంలో ఎంసీహెచ్ లో పలు సౌకర్యాలను కల్పించాలని కోరుతూ ఆ ఆసుపత్రి ఎదుట మూడు రోజుల పాటి దీక్షలను బుధవారం ప్రారంభించారు.ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఉమ దీక్షల్లో కూర్చున్న వారికి పూలమాలలు వేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పరమేశ్వరాచారి మాట్లాడుతూ హాస్పిటల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, అన్నిటిని పరిష్కరించాలని, చిల్డ్రన్స్ కి స్కానింగ్ చేసే పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దీక్షలకు మద్దతు పలికిన సీనియర్ నాయకులు డి. కురుమయ్య మాట్లాడుతూ రేడియాలజిస్ట్ లేనందున గర్భిణీ స్త్రీలు సమస్యలు ఎదుర్కొంటూ ఉన్నారని, ప్రైవేటు ఆసుపత్రిలకు స్కానింగ్ చేయించుకోనే పరిస్థితి లేక కడుపులోనే పిండాలుగా ఉన్నటువంటి శిశువులు మరణిస్తూ ఉన్నారని అన్నారు.వనపర్తి జిల్లాలో వెంటనే రేడియాలజిస్ట్ డాక్టర్ని నియమించాలని కోరారు. కేవీపీఎస్ నాయకులు గంధం గట్టన్న ,డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు గడ్డిగోపుల మహేష్ , ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు తదితరులు దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. ఈ దీక్షల్లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, కార్యదర్శి లక్ష్మి, కవిత ,రేణుక, రాణి ,అలివేల, మంజుల, పార్వతి ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ వచ్చే ధైర్యం లేక రాహుల్ గాంధీ**

# పారిపోయారు





**తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా శంఖారావం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్ :ఫిబ్రవరి12 (జనంసాక్షి)**

వరంగల్ వచ్చే ధైర్యం లేక కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. హామీలపై ప్రజలు నిలదీస్తారనే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని తెలిపారు. అదే వరంగల్ లో రాహుల్ గాంధీ చేసిన రైతు డిక్లరేషన్ అమలే కాలేదని, కాబట్టి వరంగల్ డిక్లరేషన్ పై రైతులు ప్రశ్నిస్తారని రాహుల్ గాంధీ భయపడ్డారని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న హైదరాబాద్ లో తలపెట్టనున్న మహిళా శంఖారావం సభ పోస్టర్ ను ఎమ్మెల్సీ కవిత బుధవారం నాడు తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మడం లేదని ఎన్నికలప్పుడు ఢిల్లీ నుంచి నాయకులను తీసుకొచ్చారని, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి చిలుక పలుకులు పలికారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖం కాదు... సోనియా, ప్రియాంకా, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ హామీల అమలును విస్మరించిందని తెలిపారు



# బీఆర్ఎస్ పాలనలో కుంటుపడిన అభివృద్ది

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి,ఫిబ్రవరి12 (జనంసాక్షి)**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం గోపాల్ పేట ఏదుల రేవల్లి మండలాల్లో పర్యటించారు .తాడిపర్తి, చెన్నూర్, బుద్ధారం, పోలికేపహాడ్, కర్ణమయ్యకుంటతండా, తల్పునూర్, రేవల్లి నాగాపూర్, శానాయిపల్లి, బండరావిపాకుల, అనంతపురం, ఏదుల, చీర్కపల్లి గొల్లపలల్లి,చెన్నారం, కేశంపేట, ఏదుట్ల. గోపాల్పేట్, జయన్న తిరుమలాపూర్, మున్ననూరు గ్రామాలలో పలు బీటీ రహదారుల నిర్మాణాలకు, సిసి రోడ్ల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తులు ఇస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పూర్తిస్థాయిలో అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం బేస్మెట్ లెవెల్ లో ఉన్న ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన నాలుగు, ఐదు రోజులు లక్ష రూపాయలు నిధులు వారి వారి ఖాతాలలో జమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

**ఫిబ్రవరి12 (జనంసాక్షి)**




రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు గుడ్‌న్యూస్. హైదరాబాద్ నుంచి మరిన్ని పుష్పక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి ఈ బస్సులు నడవనున్నాయి. మ్మొత్తం ఆరు బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. బస్సు టైమింగ్ వివరాలు వెల్లడించారు.

శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. మరిన్ని పుష్పక్ సర్వీసులను నడపనున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని బస్సులు సర్వీసులందిస్తుండగా.. నేటి నుంచి మరో 6 సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బస్సులు సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీదుగా రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. మొత్తం ఆ బస్సులు 24 ట్రిప్పులు నడుపుతున్నట్లు వెల్లడించారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రాణిగంజ్, సెక్రటేరియట్, రవీంద్రభారతి, హజ్‌హౌజ్, నాంపల్లి, గాంధీభవన్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్, బహదూర్‌పుర, ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి మద్యాహ్నం 12.55 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.55 గంటలకు చివరి బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి మద్యాహ్నం 12.50 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.50 గంటలకు చివరి బస్సు బయల్దేరుతుందని అన్నారు. ప్రయాణికులు ఈ విషయాలను గమనించాలన్నారు. కాగా, పుష్పక్ బస్సుల నడుపుతుండటంతో ప్రయాణికులకు టెన్షన్ తీరనుంది. ప్రస్తుతం పలువురు ఎక్కువ డబ్బులు చెల్లించి క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్తుండగా.. ఇప్పుడు ఆ తిప్పలు తప్పనున్నాయి.

అధికారుల తనిఖీలతో నిలిచిన బస్సులుఇక హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారుల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలకు భయపడి ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు వనస్థలిపురంలోనే నిలిపివేశారు. రవాణాశాఖ అధికారుల తనిఖీలు పూర్తయ్యే వరకు బస్సులను సిటీలోకి తీసుకెళ్లబోమని డ్రైవర్లు ప్రయాణికులకు తెగేసి చెప్పారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా ట్రావెల్స్ కాల్ సెంటర్లకి కాల్ చేసి మాట్లాడితే వారు నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైనా పత్రాలు లేకుండా రోడ్లపై బస్సులు ఎలా నడుపుతున్నారని డ్రైవర్లను నిలదీశారు. బస్సుల్లో వృద్ధులు, చంటి పిల్లలు ఉన్నారని.. తాము వెళ్లాల్సిన చోటుకు తీసుకెళ్లకుండా ఇక్కడే గంటలకొద్ది నిలిపేయటం ఏంటని మండిపడ్డారు. డ్రైవర్, కాల్ సెంటర్ల నుంచి సరైన స్పందన రాకపోవటంతో కొందరు క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్లిపోయారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
13 ఫిబ్రవరి 2025

# వనపర్తికి ఐటీ టవర్ మంజూరు

- రూ. 22 కోట్లు విడుదల
- ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) టవర్ మంజూరు అయిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు. బుధవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయ మీడియా సెంటర్లో విలేకరుల సమావేశంలో జి. చిన్నారెడ్డి ఐ.టి టవర్ మంజూరు అంశాలను వెల్లడించారు. వనపర్తి లో ఐటీ టవర్ నిర్మాణం కోసం రూ 22 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఐ టీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ వన్ తేదీ 11-2-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణ శివారులోని నాగవరం గ్రామంలోని రెండు ఎకరాల స్థలంలో ఐటీ టవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 25 వేల చదరపు అడుగుల లో ఐటీ భవన నిర్మాణం జరుగుతుందని ఈ భవనంలో ఏకకాలంలో 250 మంది ఐటి ప్రొఫెషనల్స్ పనిచేసుకునే సౌకర్యం ఉంటుందని చిన్నారెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతంలో ఐటి అబ్బులను అభివృద్ధి చేయడంలో భాగంగా వనపర్తికి ఐటి టవర్ మంజూరు అయిందని సామాజిక ఆర్థిక అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి సౌకర్యం కల్పించేందుకు ఈ ఐటి టవర్ ను వనపర్తి లో ఏర్పాటు చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి కి మంజూరు అయిన హైటు టవర్ ను ఒక సంవత్సరం కాలంలో నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఐటీ ప్రొఫెషనల్ ప్రొఫెషనల్ స్కూల్ ఐటీ టవర్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని వనపర్తి జిల్లాకు ఇది శుభవార్త అని చిన్నారెడ్డి తెలిపే పేర్కొన్నారు. వనపర్తి ప్రాంతంలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల ఐటీ టవర్ మంజూరు అయిందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.

# ఎయిర్‌పోర్టుకు మరిన్ని పుష్పక్ సర్వీసులు

- గ్రేటర్ ఆర్టీసీ వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. మరిన్ని పుష్పక్ సర్వీసులను నడపనున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని బస్సులు సర్వీసులందిస్తుండగా.. మరో 6 సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బస్సులు సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీదుగా రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. మొత్తం ఆ బస్సులు 24 ట్రిప్పులు నడుపుతున్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రాణిగంజ్, సెక్రటేరియట్, రవీంద్రభారతి, హజ్‌హౌజ్, నాంపల్లి, గాంధీభవన్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్, బహదూర్‌పుర, ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి మద్యాహ్నం 12.55 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.55 గంటలకు చివరి బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి మద్యాహ్నం 12.50 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.50 గంటలకు చివరి బస్సు బయల్దేరుతుందని అన్నారు. ప్రయాణికులు ఈ విషయాలను గమనించాలన్నారు. కాగా, పుష్పక్ బస్సుల నడుపుతుండటంతో ప్రయాణికులకు టెన్షన్ తీరనుంది. ప్రస్తుతం పలువురు ఎక్కువ డబ్బులు చెల్లించి క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్తుండగా.. ఇప్పుడు ఆ తిప్పలు తప్పనున్నాయి. అధికారుల తనిఖీలతో నిలిచిన బస్సులుఇక హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారుల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలకు భయపడి ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు వనస్థలిపురంలోనే నిలిపివేశారు. రవాణాశాఖ అధికారుల తనిఖీలు పూర్తయ్యే వరకు బస్సులను సిటీలోకి తీసుకెళ్లబోమని డ్రైవర్లు ప్రయాణికులకు తెగేసి చెప్పారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా ట్రావెల్స్ కాల్ సెంటర్లకి కాల్ చేసి మాట్లాడితే వారు నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైనా పత్రాలు లేకుండా రోడ్లపై బస్సులు ఎలా నడుపుతున్నారని డ్రైవర్లను నిలదీశారు. బస్సుల్లో వృద్ధులు, చంటి పిల్లలు ఉన్నారని.. తాము వెళ్లాల్సిన చోటుకు తీసుకెళ్లకుండా ఇక్కడే గంటలకొద్ది నిలిపేయటం ఏంటని మండిపడ్డారు. డ్రైవర్, కాల్ సెంటర్ల నుంచి సరైన స్పందన రాకపోవటంతో కొందరు క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్లిపోయారు.

## నార్సింగ్ డిఐ శ్రీనివాస్‌పై చర్యలు

- ఐజి కార్యాలయానికి అటాచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** నార్సింగ్ డిఐ (డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్) శ్రీనివాస్‌ను సైబరాబాద్ సీపీ ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు. లావణ్యతో తరచూ వాట్సాప్‌లో వీడియో కాల్స్ మాట్లాడుతూ శ్రీనివాస్ పరిచయం పెంచుకున్నారు. ఈ నేప థ్యంలో ఆ ఇద్దరి ఆడియో కాల్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపారు. విచారణలో డిఐ శ్రీనివాస్ లావణ్యతో మాట్లాడింది నిజమే అని తేలడంతో అతనిని ఐజి ఆఫీసుకు అటాచ్ చేశారు.. లావణ్య నటుడు రాజ్ తరు ణ్‌పై ఫిర్యాదు చేసినప్పటి నుంచి శ్రీని వాస్‌తో ఆమె పరిచయం పెరిగిం ది. తరచూ ఇద్దరూ ఫోన్లో వీడియో కాల్స్.. ఆడియో కాల్స్ మాట్లాడు తున్నారు. అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మార డంతో సైబరాబాద్ సీపీ శ్రీనివాస్‌పై ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.

## గాంధీ ఆస్పత్రికి రోడ్డు ప్రమాద మృతుల బాడీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా నుంచి తిరిగొస్తుండగా మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు యాత్రికులు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. వీరి మృతదేహాలను రెండు అంబులెన్సుల్లో జబల్‌పుర్ నుంచి సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. పోలీసులు, డీఎంహెచ్‌వో, రెవెన్యూ అధికారుల సమక్షంలో మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. మల్లారెడ్డి, సంతోష్, శశికాంత్, రవి, రాజు మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి నాచారం నుంచి వచ్చిన వారి కుటుంబ సభ్యులకు అప్పగించగా.. బ్యాంక్ మేనేజర్ టీవీ ప్రసాద్ మృతదేహాన్ని తార్నాకలోని గోకుల్ నగర్‌లో ఉండే ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బాధిత కుటుంబసభ్యులు, బంధువులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కేసులను తప్పదోవ పట్టించే యత్నం

- ఆరోపణలు, ఎదురుదాడులతో బిఆర్ఎస్ డ్రామా

**హైదరాబాద్, నవంబర్ 12 (జనంసాక్షి) :** మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు బిఆర్ఎస్ అన్ని వర్గాలకు ప్రాతనిధ్య పార్టీగా ప్రచారం చేసుకుంటోంది. రైతులపట్ల ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తోంది. వారి సమస్యలపై జిల్లాల వారీగా పోరాటాలు చేస్తోంది. ధర్నాలు చేస్తోంది. హాస్టళ్లలో పురుగుల అన్నం అని గగ్గోలు పెడుతోంది. బిసిలకు కాంగ్రెస్ ద్రోహంచేస్తోందని అంటోంది. జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని అంటోంది. గ్రామీణ వైద్యులకు అన్యాయం జరిగిపోయిందని వారి ధర్నలకు మద్దతు ప్రకటించింది. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో సకల సమస్యలన్నీ కాంగ్రెస్ వల్లనే పుట్టుకు వచ్చాయని ప్రచారం చేసి, ఆయా వర్గాలను దువ్వే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గతంలో ప్రజల్లోకిరాకుండా, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, తొమ్మదిన్నరేళ్లు నిరంకుశంగా పాలించిన బిఆర్ఎస్ ఇప్పుడు చిలకపలుకులతో బయలుదేరింది. ఓవైపు తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ ఏడాది రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని వలపోస్తున్నారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకనో బిఆర్ఎస్ దూరంగా ఉంది. ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేందుకు అవకాశం ఉందని అంటున్నారు. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. అయనపై ఎసిబి విచారణ సాగుతోంది. మొత్తంగా అవినీతి కేసుల్లో బిఆర్ఎస్ నేతలు బయటపడతారా లేక విచారణతో కాలయాపన చేస్తారా అన్నది చూడాలి.

## 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చండి

- అప్పుడే ఓట్లు అడగడానికి రావాలి
- బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

**వేములవాడ, ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు కల్పించిన తర్వాతే ఓట్లు అడగాలని బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓటు అడగాలని, 7500 కోట్లు ఫీజు రీయింబర్స్ ఇప్పించిన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లు అడగాలన్నారు. నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా వేములవాడలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశలంఓ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ.. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 12 లక్షల 75 వేల పన్ను మినహాయింపు ఇచ్చింది..చాలా మందికి వేసులు బాటు లభించింది?60 ఏళ్ల నుండి కానిది మోడీ కి దక్కింది..ఒక్క ఉద్యోగికి లక్ష రూపాయలు లాభం ఉందన్నారు.60 సంవత్సరాల కాలంలో యువకులకు కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది?56 వేలు అకౌంట్ లో వేసిన తర్వాత ఓట్లు అడగాలని, ఫీజు రిమాంబర్స్ ఇప్పిస్తానే కాలేజి లు నడుస్తాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉన్న విద్యా సంస్థలో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు వారి కనీస వసతులు కూడా లేవన్నారు. ఆరు గ్యారంటీ లు నెరవేర్చిన తర్వాత ఓట్లు అడగాలని ఆయన వ్యాఖ్యానించారు.

# సింగరేణి బాస్ ఆకస్మిక పర్యటన

- గనులపై కార్మికుల దర్బార్ !
- సింగరేణి సిఎండి బలరాం గ్రౌండ్ ముఖాముఖి

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)







సింగరేణి సిఎండి గనుల మీదికి వెళ్లి సింగరేణి కార్మిక దర్బార్‌లు నిర్వహించే పని మొదలు పెట్టారు. సింగరేణి కార్మికుల సమస్యలు విన్నారు. పరిష్కారాలను, కింది అధికారులకు సూచించారు. కంపెనీ మనుగడ, ఉత్పత్తి ఉత్పద కత గురించి తెలిపారు.బుధవారం రోజు సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం , డైరెక్టర్ ఆపరేషన్ ఎల్ వి సూర్యనారాయణ , ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7, ఆర్కేఎన్టీ ఆర్కే 6, ఆర్కే 5, ఎస్ఆర్‌పీ సీహెచ్‌పీ ఎస్ఆర్‌పీ ఓసీ గనులలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయము పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే పలు గనుల, డిపార్ట్మెంట్ ల లో పనిచేస్తున్న సూపర్వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్, సపోర్ట్ మెన్, వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో సిఎండి ఎన్.బలరాం మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని, అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీల ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఈపీ ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిపాదకత దిశగా పని చేయాలనీ, ఆర్ కే ఎన్టి గని భూగర్భ గనిలో దిగి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. గని ప్లాను చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జనరల్ మేనేజర్ టి శ్రీనివాస్ , ఎస్ఓ టూ జిఎం ఎన్ సత్యనారాయణ గారు, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ కె రాజేందర్, ఆర్కే 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, డిజిఎం పర్సనల్ పి.అరవింద రావు, ఆర్‌కేఎన్‌టీ మేనేజర్ శల్ స్వామి రాజు, సిహెచ్పి ఇన్చార్జి డిజిఎం చంద్ర లింగం, ఆర్కే 7 మేనేజర్ తిరుపతి, ఆర్కే 6 మేనేజర్ ఈ తిరుపతి, ఆర్కేఐదు మేనేజర్ సుధీర్ కుమార్ ఝా సీనియర్పి ఓ పి కాంతారావు , గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు శల్ముష్క సమ్మయ్య , వీరభద్రయ్య, వివిధ గనుల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

- కేరళలో అగస్త్య మహర్షి ఆలయ సందర్శన

**కొచ్చి, నవంబర్12 (జనంసాక్షి) :** తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాధ్యులైన నిందితులు అరెస్టయ్యా రని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలు దేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానా శ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయా ణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శిం చుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కళ్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కళ్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశు రామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనా డులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కళ్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కళ్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాల యంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

## చేపలు పట్టేటప్పుడు విద్యుదాఘాతానికి గురై

# మత్స్యకారుడు మృతి



**నర్సింహులపేట, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** నర్సింహులపేట మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన 45 ఏళ్ల దుండి బిక్షం కుమారుడు దుండి ఉప్పలయ్య వెంకన్న ఆకేరు వాగు సరస్సు సమీపంలోని గుంటలో చేపలు పడుతుండగా విద్యుదాఘాతానికి గురై విషాదకరంగా ప్రాణాలు కోల్పోయాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న స్థానికులు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ సురేష్ వెంటనే విచారణ జరిపి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తన భర్త మరణ వార్త ఉప్పలయ్య భార్యను తీవ్ర నిరాశకు గురిచేసింది. కుటుంబం ఆర్థిక ఇబ్బందులను గమనించిన గ్రామస్తులు, ఈ క్లిష్ట సమయంలో మరణించిన కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.

# బీసీలను అణచాలని చూస్తే ఊరుకోం

- బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే
- మేధోమధన సదస్సులో తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఎవరైనా బీసీ జాతుల గొంతు మీద కాలు పెడతామని అంటే ఊరుకోం బిడ్డా.. మీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలంగాణ ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాపరాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమధన సదస్సు నిర్వహించారు. -పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు. మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం.. ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు. ఉమ్మడి ఏపీ నుంచి కూడా బీసీలపై జరిగిన ఆర్థిక దోపిడి అంశాన్ని చర్చకు తీసుకోవాలని.. బీసీలకు జరిగిన అన్యాయన్ని అన్ని రంగాల్లో లెక్కలు తీస్కొని ప్రజలకు వివరించాలని కోరారు. బీసీలకు సీట్లు పార్టీలు వేసే బిచ్చమ్ అని.. అదే రిజర్వేషన్స్ మాత్రం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి.. ఆ దిశగా మనం ప్రణాళిక రచించాలి.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైండ్ బ్లాక్ అయ్యే రిజల్ట్స్ ఉండాలని బీసీలకు మల్లన్న పిలుపునిచ్చారు. బీసీల కోసం గొంతెత్తి నాకు పార్టీ నోటీసులు ఇస్తే.. ఈ సభ నాకు మద్దతుగా నిలిచిందని ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్స్ సాధించడమే మా అందరి అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పుడున్నది గత తెలంగాణ కాదు.. ఎడ్డి తెలంగాణ కాదు.. చైతన్యం ఉన్న తెలంగాణ.. బీసీలు చైత్యంతో ఉన్నారని అన్నారు. జిల్లా, గ్రామీణ ప్రాంతంలో బీసీలు చర్చ పెట్టాలని.. తీన్మార్ మల్లన్న టీంలో ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో జనాభా లెక్కలు తీస్తామని.. ఆ లెక్కలను గ్రామ పంచాయతీ దగ్గర అతికిస్తామని పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370